తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

అనంతపురం | కర్నూలు | కడప | చిత్తూరు | ప్రకాశం | గుంటూరు | విజయవాడ | హైదరాబాద్

సంపుటి : 01 సంచిక : 85 ఎడిటర్. అచుకట్ల ఖాదర్ బాషా పేజిలు : 08 బుధవారం 28 - 10 - 2026 వెల రూ. 2 రూ/

బీసీ సంక్షేమ పథకాల అమలులో

పారదర్శకత పెంచాలి

- బీసీ సంక్షేమ శాఖ, విద్యా నిధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష
- తెలంగాణలో 1.90 లక్షల మంది మహిళలకు కుట్టు మిషన్లు
- డిసెంబర్ 9న కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ
- 38 బీసీ ఆత్మగౌరవ భవనాల పనులు వేగవంతం చేయాలి
- 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి
- అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ :

38 బీసీ ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని, కుట్టు మిషన్ల పథకానికి 4.80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.తెలంగాణలోని 327 గురుకులాల్లో 26 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నాయని, మిగిలిన 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్లలో సంస్కరణలు, ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించాలన్నారు. బీసీలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణపై ప్రత్యేక కమిటీని నియమించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆధునిక ధోబీఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. - మిగతా 2 లో

కేటీఆర్, హరీశ్ రావు

భ్రమల్లో ఉన్నారు



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ గౌడ్ ధీమా
- ఆలోచన లేకుండా అప్పులు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని ముంచారని ఆరోపణ

హైదరాబాద్ :

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, క్షేత్రస్థాయి వాస్తవాలను వారు గ్రహించడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ - మిగతా 2 లో



రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రభుత్వమే కృత్రిమ కరవు సృష్టిస్తోందని కేటీఆర్ ఆరోపణ
- గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదని విమర్శ
- మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్య

హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో - మిగతా 2 లో

కొత్తగా రూ.1,000 నోటు వస్తోందా

- వైరల్ వార్తలపై కేంద్రం కీలక ప్రకటన
- కొత్త రూ.1,000 నోటుపై వైరల్ ప్రచారాన్ని ఖండించిన పీఐబీ
- నోటు విడుదలపై ఎలాంటి ప్రకటన చేయని ఆర్‌బీఐ
- పసుపు రంగు నోటు చిత్రాలతో సోషల్ మీడియాలో ప్రచారం
- అధికారిక సమాచారం లేకుండా పోస్టులను షేర్ చేయవద్దని సూచన
- ప్రస్తుతం చెలామణిలో రూ.10 నుంచి రూ.500 వరకు నోట్లు
- 2016లో పాత రూ.1,000 నోటు చెల్లుబాటు రద్దు



ఢిల్లీ :

దేశంలో కొత్తగా రూ.1,000 నోటు విడుదల కానుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఈ వార్తల్లో నిజం లేదని, అవన్నీ నకిలీ ప్రచారాలని స్పష్టం చేసింది. కొత్త రూ.1,000 - మిగతా 2 లో

జీరాంజీలో కూలీలకు

నిరంతర ఉపాధి



- ఎల్‌నినోతో వ్యవసాయం ఆధారిత పనులు తగ్గిపోయాయి
- జీరాంజీ ద్వారా 125 రోజులు పని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది

ఢిల్లీ :

ఇది వరకు వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండుతుండేవి. రైతు కూలీలకు కూడా ఉపాధి లభించేది. కానీ ప్రస్తుతం ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం నెలకొంది. ఫలితంగా రైతులు కూడా తక్కువ విస్తీర్ణంలోనే పంటలు వేశారు. కొంచెం పంట కూడా చేతికొస్తుందన్న గ్యారెంటీ లేదు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ ఆధారిత పనులు తగ్గిపోయాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రానున్న ఎనిమిది నెలలపాటు పెద్ద ఎత్తు కూలి పనులు కల్పించాలని నిర్ణయించారు.వీబీ జీ రాంజీ - మిగతా 2 లో

15 ఏళ్లలో 38 మందిని చంపి తిన్న నరహంతకుడు



- ఉగాండాలో సీరియల్ కిల్లర్ అరెస్ట్!
- నిందితుడిని ముజురిజి మోసెస్‌గా గుర్తించిన భద్రతా దళాలు
- బహిరంగంగా విచారించి ఉరి తీస్తామని ప్రకటించిన ఆర్మీ చీఫ్
- నిందితుడిని గతంలోనూ పట్టుకున్నా తప్పించుకున్నట్లు వెల్లడి

జర్నలిజానికి డేటా చట్టం ముప్పు



- సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంస్థలు
- జర్నలిజానికి మినహాయింపులు లేకపోవడంపై తీవ్ర ఆందోళన
- దర్యాప్తు జర్నలిజానికి, సోర్సుల గోప్యతకు ప్రమాదమని పిటిషన్‌లో వాదన
- పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు

స్థానిక ఎన్నికలపై చాలా కసరత్తు చేశాం

ఇక ట్రిపుల్ ఇంజన్ సర్కార్



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- స్థానిక ఎన్నికల సీట్లపై సార్వత్రిక ఎన్నికల కన్నా ఎక్కువ కసరత్తు చేశామన్న సీఎం
- స్థానికాల్లోనూ గెలిచి ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి చేస్తామని వెల్లడి
- గొడ్డలి పార్టీ తమ సహనాన్ని పరీక్షిస్తోందన్న చంద్రబాబు
- కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మూడు పార్టీల కార్యకర్తలు కలిసి పనిచేయాలని పిలుపు

అమరావతి :

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పూర్తిస్థాయిలో కసరత్తు చేసిందని, ఈ ఎన్నికల్లో గెలిచి ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేడు జరిగిన ఎన్డీఏ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై తాను, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని తెలిపారు. - మిగతా 2 లో



పులివెందులలో ఉంటా..

భయపడొద్దు

- వైసీపీ అధినేత జగన్
- ఈ రెండేళ్లు ఓపిక పడితే వచ్చేది జగన్ 2.0 అన్న జగన్
- అన్యాయం చేసిన అధికారులను వడ్డీతో సహా చెల్లించేలా చేస్తామని హెచ్చరిక
- పులివెందులలో కార్యకర్తలపై చేయి వేస్తే తనపై వేసినట్లేనని స్పష్టీకరణ

అమరావతి :

"ఈ రెండేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది జగన్ 2.0" అని పార్టీ శ్రేణులకు వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, - మిగతా 2 లో

'అర్నబ్' తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తం

- అధికారులకు మంత్రులు కీలక ఆదేశాలు జారీ
- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అర్నబ్' ముప్పు ముంచుకొస్తోంది
- ఈ నేపథ్యంలో వివిధ శాఖల మంత్రులు సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు
- బంగాళాఖాతంలో 'అర్నబ్' తుపాను అతి తీవ్రంగా మార్పు
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇప్పటికే మొదలైన భారీ వర్షాలు



అమరావతి :

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను 'అర్నబ్' ముప్పు ముంచుకొస్తోంది. గత 6 గంటలుగా గంటకు 20 కి.మీ వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా ముందుకు కదులుతోందని వాతావరణశాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తమైంది. వివిధ శాఖల మంత్రులు సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు 6 వేల మంది సిబ్బందిని సిద్ధం చేసినట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను తీవ్రత అధికంగా ఉండే జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎండీలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. త్వరితగతిన - మిగతా 2 లో

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
బుధవారం 28 - 10 - 2026

సంపాదకీయం

స్థలకాల సందిగ్ధంలో...

స్థలకాలాలను మనిషి శాసిస్తాడా లేక స్థలకాలాలే మనిషిని శాసిస్తాయా అని అడిగితే ఠక్కున సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే, సాధారణంగా ఆ అనుశాసనం భార్యా భర్తల సంబంధంలా పరస్పరమవుతుంది; మనిషి స్థలకాలాలను శాసిస్తున్నట్టు కనిపి స్తూనే, స్థలకాలాల శాసనానికి లొంగిపోతూ ఉంటాడు. ఈ క్షణాన ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాలలో అదే జరుగుతోంది. ఇంటర్నెట్ వంటి అత్యాధునిక సాంకేతిక సంపత్తి అందుబాటులోకి వచ్చి స్థలకాలాలతో మనిషి సంబంధంలో అనూహ్యమైన వేగమూ, అనేకమైన మార్పులూ తెచ్చి అతణ్ణి అరచేతి బొమ్మలా ఆడిస్తోంది. తను కనిపెట్టిన సాంకేతికత చేతిలో ఒక్కోసారి తనే చిత్తవుతూ మనిషి కళ్ళు తేలేయవలసివస్తోంది. ఎంతమంది గమనించారో కానీ, ఈ అత్యాధునిక సాంకేతికత పుణ్యమా అని కవి, రచయితలతో సహా ఏదో ఒక రచనారంగానికి చెందిన బుద్ధిజీవులందరూ ఈరోజున స్థలకాలసంబంధమైన ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక రచన ఆక్రమించుకునే జాగాను ఇక్కడ స్థలమనుకుంటే, ఆ రచన పాఠకులు, లేదా శ్రోతలముందుకు రావడానికి పట్టే సమయాన్ని కాలమనుకుందాం. లిపీ, లేఖనం అభివృద్ధి చెందని మౌఖిక సంప్ర దాయపు రోజుల్లో కవీ లేదా కథకుడూ-- శ్రోతలూ ఎదురెదురుగా ఉండేవారు కనుక స్థల కాలసంబంధమైన అంతరాలు ఉండేవికావు. లేఖన సంప్రదాయం వచ్చి, తాళపత్రాల దశను కూడా దాటి కాగితం మీద రాయడమూ, ముద్రించడమూ, ఆపైన పత్రికలూ వచ్చాక కాగితం మీద ఆ రచన ఆక్రమించుకునే నిడివి రూపంలో స్థలమూ, పాఠకులకది చేరే వ్యవధి రూపంలో కాలమూ ప్రముఖంగా అడుగుపెట్టాయి. ఇలాంటి లేఖనసంప్రదాయం తాళపత్రాలతో మొదలుపెట్టి, వందల సంవత్సరాల పాటు కొనసాగిన తర్వాత మళ్ళీ మనం స్థలకాల అంతరాలకు అవకాశం లేని వెనకటి మౌఖిక సంప్రదాయపు రోజులకు చేరుకున్నాం! ఎలాగంటే, ఆ సంప్రదాయంలో కవులూ, కథకులూ తమ రచనను శ్రోతలకు తక్షణమే అందించినట్టుగా ఈరోజున ఇంట ర్నెట్ ఆధారిత సామాజిక మాధ్యమాల్లో రచయితలు తమ రచనలను పాఠకులకు తక్షణమే అందించగలుగుతున్నారు; దానికి తోడు, లేఖన, ముద్రణానుభవాలకుభిన్నంగా ఈ మాధ్యమాల్లో స్థలపరిమితులు కూడా పూర్తిగా మాయమవుతున్నాయి. ఈవిధంగా రచనాకాలచక్రం చిత్రంగా తిరిగి బయలు దేరినచోటికే వచ్చింది! మారిన ఈ పరిస్థితికి అనుగుణంగా తాము మారి, తమ రచనలను ఎలా మలచు కోవాలన్నదే ఈ రోజున ఎంతోమంది రచయితలు అప్రకటితంగా ఎదుర్కొంటున్న సమస్య. ఉదాహరణకే చూడండి, ఆయా రచనాప్రక్రియల్లో చేయి తిరిగినవారిలో అనేకులు నిన్నటివరకూ దిన, వార, మాస పత్రికలు నిర్దేశించిన స్థలకాలపరిమితులకూ, ప్రమాణాలకూ లోబడి రాయడానికి అలవాటుపడినవాళ్ళు; అలాగే తమ రచన పాఠకు లకు చేరేందుకు పట్టే వ్యవధికీ మానసికంగా సిద్ధమై ఉండేవారు. నేరుగా పుస్తకరూపంలో తమ రచనల్ని ముద్రించుకునేవారూ దాదాపు ఈ కోవలోకే వస్తారు. కానీ ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వ్యాప్తితో స్థలకాలపరిమితులే కాక, ప్రమాణాలను నిర్దేశించుకుని పరిష్కరణ బాధ్యత వహించే సంపాదకవర్గం కూడా మటుమాయమై ప్రతి రచయితా, కవీ, కథకుడూ తన 'గోడ'కు తనే యజమానిగా, సంపాదకుడిగా అదనపు బాధ్యతలను మోయవలసివస్తోంది. రచన చేయడానికే తప్ప పాఠకులకు దానిని చేర్చడానికి పట్టే వ్యవధి క్షణాలకు కుదించుకుపోవడం ఒక సానుకూల పరిణామనుకున్నా, స్థలపరి మితులు మాయమైపోయిన స్థితిలో పాఠకుల సహనమే కొలమానంగా పరిమితులను నిర్ణయించుకోవలసిన బాధ్యతా రచనాకారులపైనే పడుతోంది. అంతేకాదు, పత్రికలవంటి మాధ్యమాలు నిర్దేశించిన చట్రంనుంచి రచనలు తప్పుకుని వస్తురూపాలూ, అభివ్యక్తుల పరంగా కొత్తరూపాలు ధరించడమూ జరుగుతోంది.ఆపైన సామాజిక మాధ్యమాలు నిపుణరచయితలతో ప్రారంభించి, అరకొరగా అక్షరజ్ఞానం ఉన్నవారి వరకూ అందరికీ అందుబాటులోకి రావడంతో తమ స్థాయినీ, ప్రత్యేకతనూ నిలుపు కోవడం చేయి తిరిగిన రచనాకారులకు సవాలుగా మారుతోంది. స్థల, కాలనిర్బంధాలకు అతీతంగా తమవైన అద్భుత సృజనశక్తులను చాటుకుంటూ మహాకవులుగా, కథకులుగా, నవలాకారులుగా చిరకీర్తినందుకున్న చరిత్రా అనేకమంది సాహిత్యకారులకుంది కనుక, ఇప్పుడూ అదే జరగడం తథ్యమే కానీ, దానికి ఎంత వ్యవధి పడుతుందన్నదే ప్రశ్న!

స్థానిక ఎన్నికలపై చాలా కసరత్తు చేశాం

మొదటిపేజీ తరువాయి - సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇంతగా శ్రమించలేదని, ఎంపీటీసీ స్థాయి వరకు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించామని వివరించారు.ఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "మా ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని గొడ్డలి పార్టీ దుర్వినియోగం చేస్తోంది. వాళ్లు సొంత కుటుంబంలోనే సంక్షోభాన్ని సృష్టించుకున్నారు. ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. వారి ఆలోచన ప్యాలెస్ కోసం అయితే, మా ఆలోచన, తపన పేద ప్రజల కోసం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నేరాలు, ఘోరాలు చేసే పార్టీ సృష్టించే అడ్డంకులను దాటుకుని ముందుకు వెళతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమిగా ముందుకెళుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. "కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంతో డబుల్ ఇంజన్ సర్కార్‌గా ఉన్నాం. ఇప్పుడు స్థానిక సంస్థల్లోనూ కూటమిని గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ ఎన్నికల్లో కూటమికి మద్దతు పలికి ఒక ట్రెండ్ సెట్ చేయాలని ప్రజలను కోరుతున్నాను" అని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి బీ-ఫాం పొందిన అభ్యర్థుల గెలుపుకోసమే అందరూ పనిచేయాలని ఆయన నేతలకు, కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించవద్దని సూచించారు. కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల్లో సీట్లు పొందలేని నేతలకు భవిష్యత్తులో తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయాన్ని ఖాయం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

జీరాంజీలో కూలీలకు నిరంతర ఉపాధి

మొదటిపేజీ తరువాయి - పథకంలో భాగంగా 8.83 లక్షల అభివృద్ధి పనుల ద్వారా ఉపాధి కల్పించనున్నారు. దీంతో రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. దీనికోసం ఈ నెల 2న ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించింది. 12,760 గ్రామ పంచాయతీల్లో దీనికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆ శాఖ అధికారులు సూచించారు. 31 జిల్లాల కలెక్టర్లు సమర్పించిన 8,83,845 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.జీ రాంజీ పథకం కింద మొత్తం రూ.6,375.52 కోట్ల విలువైన పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో కేంద్రం తన వాటాగా 60 శాతం అంటే రూ.3,825.31 కోట్లు కేటాయిస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూ.2,550.21 కోట్లను సమకూర్చనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరాయంగా ఉపాధి కల్పించాలని భావిస్తోంది. ఆయా గ్రామాల్లో చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ సమీక్షించి ఆమోదం తెలిపింది.ఈ పనుల్లో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆమోదం పొందిన పనుల సంఖ్యాపరంగా చూస్తే నల్గొండ జిల్లా 80,496 పనులతో మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఖమ్మం -79,586, ఆదిలాబాద్ - 57,001, వికారాబాద్ - 56,898 జిల్లాలు ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో అత్యల్పంగా 8,464 పనులు మంజూరయ్యాయి. వచ్చే నెల 1వ తేదీ నుంచి ఈ పనులను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రతి గ్రామంలో గుర్తించిన కూలీలకు, నవంబర్ 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది జూన్ వరకు మొత్తం 125 రోజుల పని దినాలను కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది



మొదటిపేజీ తరువాయి - విమర్శలు గుప్పించారు. గోదావరిలో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఎత్తిపోయకుండా ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రంలో కరవు పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం రైతులను వరి వేయవద్దని చెప్పడాన్ని తప్పుబట్టారు."రాష్ట్రం ప్రస్తుతం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది" అని కేటీఆర్ మండిపడ్డారు. రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా, రాష్ట్రంలో కరవు ఉంటే ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులకు టెండర్లు పిలుస్తోందని ఎద్దేవా చేశారు. మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలు ఓపిక పట్టాలని కోరారు.అయితే కేటీఆర్ ఆరోపణలను కాంగ్రెస్ నేతలు ఖండించారు. కేటీఆర్ వి దొంగ కన్నీళ్లని, గోదావరి జలాలను వృథా చేయడం లేదని, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద నీటిమట్టం తక్కువగా ఉన్నందున పంపులను నడపడం సాధ్యం కాదని వారు స్పష్టం చేశారు.

'అర్నబ్' తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి - విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు 6 వేలమంది సిబ్బందిని నియమించారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే తక్షణమే 1912కి సమాచారం అందించాలని సూచించారు. ఒకేసారి 30 వేలకు పైగా కాల్స్ తీసుకునేలా కాల్ సెంటర్లను అధికారులు సిద్ధం చేశారు.24 గంటల కంట్రోల్ రూములు ఏర్పాటు: అర్నబ్ తుపాను ధాటికి ఒక్క ప్రాణం కూడా పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నా యుడు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీరప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, వరద ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.మూడు జిల్లాల్లో 24 గంటల కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న, పత్తి, అపరాల పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కల్లాల్లోని ధాన్యాన్ని సురక్షితంగా భద్రపరచాలని స్పష్టం చేశారు. అరటి, బొప్పాయి, కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చూడాలని సూచించారు. పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి పశు గ్రాసం, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు అత్యవసర సహాయక పరికరాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తుపాను తగ్గిన వెంటనే గ్రామాలవారీగా పంట, ఆస్తి నష్టాలను అంచనా వేసి రైతులకు అండగా నిలవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ సూచించారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ వైర్లు, స్తంభాల వద్దకు ప్రజలు వెళ్లవద్దని హెచ్చరించారు. బీచ్‌లు, కొండ ప్రాంతాలు, ఇతర పర్యాటక ప్రాంతాల సందర్శనను వాయిదా వేసుకోవాలని మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోందని తెలిపారు. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. తుపానుపై ఏఐ వీడియోలు, నకిలీ వార్తలతో భయాందోళనలు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలు అధికారిక సమాచారాన్నే నమ్మాలని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు: తుపాను దృష్ట్యా ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బుడమేరు, ఏలేరు రిజర్వాయర్ క్యాచ్‌మెంట్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బుడమేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బుడమేరు రక్షణపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టారో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తుపాను వేళ బీసీ విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో బీసీ సంక్షేమ, గురుకులాల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బలహీనమైన భవనాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వేడి చేసి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు స్వల్ప అస్వస్థత కలిగినా వెంటనే ఆసుపత్రులకు తరలించాలని, హాస్టళ్లు, గురుకులాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అర్నబ్ తుపానును ఎదుర్కొనేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తుపాను ముప్పు దృష్ట్యా ఉద్యోగులు, అధికారుల సెలవులు రద్దు చేశామని, ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అవసరమైన నిధులతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని, ప్రభుత్వం, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా రెవెన్యూ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

పులివెందులలో ఉంటా.. భయపడొద్దు

మొదటిపేజీ తరువాయి - కార్యకర్తలతో సమావేశమైన ఆయన... అధికార కూటమిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పులివెందుల నుంచి మొదలయ్యే ధ్వని రాష్ట్రమంతా వినిపించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని తుడిచిపెట్టేస్తామని ధీమా వ్యక్తం చేశారు."మా టైమ్ వచ్చినప్పుడు, చట్టాన్ని అతిక్రమించి అన్యాయం చేసిన ఏ అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వారు సర్వీసులో ఉన్నా, ఒకవేళ రిటైర్ అయిపోయినా సరే.. ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి చర్యలు తీసుకుంటాం. వడ్డీతో సహా చెల్లించేలా చేస్తాం" అని తీవ్రంగా హెచ్చరించారు. పులివెందులలో తమ కార్యకర్తలపై చేయి వేస్తే, తనపై చేయి వేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. "మన హక్కులు మనమే కాపాడుకోవాలి. తిరగబడండి" అని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అధికార కూటమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. "ఎన్నికల్లో 50 శాతం సీట్లలో పోటీ చేస్తున్నది మా అక్కచెల్లెమ్మలే. వారి నామినేషన్లను నడిరోడ్డుపై అడ్డుకుంటున్నారు. అక్కచెల్లెమ్మల చీరలు చించి దాడులు చేశారు. ఇలా చేయడానికి మీకు సిగ్గుందా? వైసీపీ హయాంలోనే మహిళలకు నిజమైన న్యాయం జరిగింది. ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న పనులకు ఆయనే సిగ్గుతో తలదించుకోవాలి" అని మండిపడ్డారు. నామినేషన్ల ప్రక్రియలో అడుగడుగునా అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. "కూటమి నేతలే 17 మున్సిపాలిటీలు ఏకగ్రీవమని ప్రకటించుకున్నారు. నా సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే కేవలం 20 వార్డుల్లో నామినేషన్లు వేయగలిగాం. 7 జడ్పీటీసీ స్థానాలకు గాను 4 చోట్ల మాత్రమే పోటీ జరుగుతోంది. స్క్రూటినీ పేరిట 2 మండలాల్లో మా నామినేషన్లను అన్యాయంగా తిరస్కరించారు" అని దుయ్యబట్టారు. కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలని, వారికి తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున తాను స్వయంగా పులివెందులలోనే ఉంటానని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని... మీ అన్న మీకు తోడుగా ఉంటాడని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

కొత్తగా రూ.1,000 నోటు వస్తోందా?

మొదటిపేజీ తరువాయి - నోటు విడుదలపై 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఆర్‌బీఐ) ఎలాంటి ప్రకటన చేయలేదని వెల్లడించింది.ఇటీవల ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో పసుపు రంగులో ఉన్నట్లు కనిపించే రూ.1,000 నోటు చిత్రాలు వైరల్ అయ్యాయి. కొత్త నోటును ఇప్పటికే విడుదల చేశారని, మరికొందరు నిర్దిష్ట తేదీన అందుబాటులోకి రానుందని ప్రచారం చేశారు. దీంతో కొత్త నోటు వస్తుందా? అంటూ నెటిజన్లలో చర్చ మొదలైంది.ఈ నేపథ్యంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చింది. కొత్త రూ.1,000 నోటు విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా తప్పని పేర్కొంది. ఇలాంటి వార్తలను నమ్మే ముందు అధికారిక సమాచారాన్ని పరిశీలించాలని, నిర్ధారణ కాని పోస్టులను ఇతరులకు షేర్ చేయవద్దని ప్రజలకు సూచించింది.ప్రస్తుతం దేశంలో ఆర్‌బీఐ మహాత్మా గాంధీ (న్యూ) సిరీస్‌లో రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2016 నవంబర్ 8న కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దును ప్రకటించినప్పుడు అప్పటివరకు చెలామణిలో ఉన్న పాత రూ.500, రూ.1,000 నోట్లు చట్టబద్ధమైన చెల్లింపుల హోదాను కోల్పోయాయి. అనంతరం కొత్త డిజైన్‌తో రూ.500 నోటును ప్రవేశపెట్టారు. అయితే, రూ.1,000 నోటును తిరిగి చెలామణిలోకి తీసుకురాలేదు.దాని స్థానంలో ప్రవేశపెట్టిన రూ.2,000 నోటును కూడా ఆర్‌బీఐ 2023 మేలో చెలామణి నుంచి ఉపసంహరించుకునే ప్రక్రియను ప్రకటించింది. కాబట్టి కొత్త రూ.1,000 నోటుపై అధికారిక ప్రకటన వచ్చిందంటూ ప్రచారం చేసే పోస్టులను ప్రజలు నమ్మవద్దని అధికారులు సూచిస్తున్నారు.

15 ఏళ్లలో 38 మందిని చంపి తిన్న నరహంతకుడు

మొదటిపేజీ తరువాయి - ఉగాండా దేశాన్ని తీవ్ర భయాందోళనలకు గురిచేసిన ఓ నరమాంస భక్షకుడిని, సీరియల్ కిల్లర్‌ను భద్రతా దళాలు అరెస్ట్ చేశాయి. గత 15 ఏళ్లలో ఏకంగా 38 మందిని అత్యంత కిరాతకంగా చంపి, వారి మాంసాన్ని తిన్నాడనే భయంకరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ వ్యక్తిని ముజురిజి మోసెస్ అని గుర్తించారు. మసాకా, ఇబందా, కాజో జిల్లాల్లో 2010 నుంచి 2025 మధ్య కాలంలో ఈ ఘాతుకాలకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ అరెస్టును ఉగాండా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, జనరల్ muhoozi kainerugaba సోమవారం సాయంత్రం 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు."దుర్మార్గుడైన ముజురిజి మోసెస్‌ను మన భద్రతా దళాలు అరెస్ట్ చేశాయని పౌరులకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఉగాండా చరిత్రలోనే అత్యంత కిరాతకమైన సీరియల్ కిల్లర్, నరమాంస భక్షకుడు ఇతను. 2010 నుంచి 2025 మధ్య 38 మందిని చంపి తిన్నాడు. ఇతడిని బహిరంగంగా విచారించి, కచ్చితంగా ఉరి తీస్తాం" అని జనరల్ కైనెరుగబా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.స్థానిక అధికారుల ప్రకారం.. మోసెస్ అత్యంత క్రూరంగా నేరాలకు పాల్పడేవాడు. కుటుంబాలకు కుటుంబాలనే లక్ష్యంగా చేసుకుని, అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి కత్తితో అందరినీ నరికి చంపేవాడని ఆరోపణలున్నాయి. మెట్రో నివేదిక ప్రకారం, పాస్టర్ స్టీవెన్ ముగాంబే ఇంట్లోకి తన అనుచరులతో కలిసి చొరబడిన మోసెస్, ఇంట్లో ఉన్న వారందరినీ కిరాతకంగా హతమార్చాడు. మరికొన్ని సందర్భాల్లో, ప్రేమ, సంబంధాల పేరుతో అమాయకులను ఆకర్షించి, వారిని చంపేవాడని దర్యాప్తులో తేలింది.ఆశ్చర్యకరంగా మోసెస్‌ను గతంలో చాలాసార్లు పట్టుకున్నప్పటికీ, వివాదాస్పద పరిస్థితుల్లో అతను తప్పించుకోవడం లేదా విడుదల కావడం జరిగిందని తెలుస్తోంది. తాజాగా అరెస్ట్ చేసిన తర్వాత, నిందితుడి నివాసం నుంచి అధికారులు కీలక భౌతిక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో నమోదైన పాత మిస్సింగ్ కేసులు, హత్య కేసులతో మోసెస్ నేరాలకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.అయితే, మోసెస్‌పై ఉన్న ఆరోపణలు చట్టపరమైన విచారణలో నిరూపితం కావాల్సి ఉంది. ఈ అరెస్ట్‌తో దశాబ్దానికి పైగా కొనసాగుతున్న హత్యల వెనుక ఉన్న మిస్టరీ వీడుతుందని అధికారులు భావిస్తున్నారు. దర్యాప్తునకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు

మొదటిపేజీ తరువాయి -

గౌడ్ తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు. నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం ఉన్న 8 ఎంపీ సీట్లలో రెండు కూడా గెలవడం కష్టమేనని.. మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలవరని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 శాతం సీట్లు తమకే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జర్నలిజానికి డేటా చట్టం ముప్పు

మొదటిపేజీ తరువాయి -

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం, 2023లోని కీలక నిబంధనలు జర్నలిజం మనుగడకే ప్రమాదకరంగా మారాయంటూ దేశంలోని ప్రముఖ మీడియా సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జర్నలిజానికి ప్రత్యేక మినహాయింపులు ఇవ్వకపోవడం వల్ల దర్యాప్తు కథనాలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, ప్రచురితమైన వార్తలను తొలగించాల్సి వస్తుందని, రహస్య సోర్సుల వివరాలు బయటపెట్టాల్సి వస్తుందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలోని 21 ప్రముఖ మీడియా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. కేంద్ర ప్రభుత్వ వాదన వినకుండా చట్టంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. పౌరుల హక్కులు, మీడియా హక్కుల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని సీజేఐ సూర్యకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను నవ

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
బుధవారం 28 - 10 - 2026

పశ్చిమగోదావరిలో తుఫాన్ హెచ్చరికలు

24 పునరావాస కేంద్రాల ఏర్పాటు



పశ్చిమగోదావరి (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : పశ్చిమగోదావరి జిల్లాను అర్నబ్ తుఫాన్ తీవ్రంగా భయపెడుతోంది. ఈ తుఫాన్ ముప్పును దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టి పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ప్రధానంగా నరసాపురం, మొగల్తూరు మండలాల పరిధిలో పరిస్థితులు ఆందోళనకరంగా మారడంతో, అధికారులు ముందస్తు జాగ్రత్తగా రెండు మండలాల్లో కలిపి మొత్తం 24 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ తుఫాన్ ప్రభావంతో తీరప్రాంతాల్లో గంటకు 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఈ గాలి ధాటికి ప్రమాదాలు జరిగే అవకాశముండటంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై అధికారులు దృష్టి సారించారు. ప్రత్యేకించి గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారిని సురక్షిత స్థానాలకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందే బాధితులకు ఎలాంటి కొరత లేకుండా సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన ఆహారాన్ని అందుబాటులో ఉంచారు. తీరప్రాంతాల్లో అలల ఉధృతి పెరుగుతుండటంతో మత్స్యకారులను ఇప్పటికే వేటకు వెళ్లకూడదని హెచ్చరించి సముద్ర తీరప్రాంతాలనుంచి ఖాళీ చేయించారు. పరిస్థితులు తీవ్రంగా ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో ఏ క్షణమైనా ప్రభుత్వ అధికారుల సేవలు, సహాయం తీసుకోవాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

అర్నాబ్ తుఫాన్ బీభత్సం విశాఖపట్నంలో

ఈదురుగాలులతో విరుచుకుపడ్డ భారీ వర్షం



విశాఖపట్నం (తెలుగు కలం) అక్టోబర్ 27 :ప్రతినిధి : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నాబ్' అతి తీవ్ర తుఫాను ప్రభావంతో విశాఖపట్నం నగరంలో పరిస్థితి అత్యంత గంభీరంగా మారింది. నగరవ్యాప్తంగా తెల్లవారుజాము నుంచే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు విరుచుకుపడుతుండటంతో తీరప్రాంతం అల్లకల్లోలంగా మారింది. ఉగ్రరూపం దాల్చిన గాలుల ధాటికి నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ముఖ్యంగా విశాఖలోని సీతమ్మధార పరిసర ప్రాంతంలో గాలుల తీవ్రతకు ఒక భారీ చెట్టు ఉన్నపళంగా కూలి రోడ్డుపై వెళ్తున్న స్కూటర్‌పై పడింది. ఈ ప్రమాదం తీవ్ర కలకలం సృష్టించగా, ఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. తుఫాన్ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర విఘాతం కలగడంతో పాటు, నగరంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా జిల్లా యంత్రాంగం మరియు విపత్తు నిర్వహణ అధికారులు ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. తుఫాన్ దాటికి చెట్లు, పాత గోడలు, విద్యుత్ వైర్లు కూలే ప్రమాదం ఉన్నందున ప్రజలెవరూ అనవసరంగా ఇళ్ల నుంచి బయటకు రాకూడదని స్పష్టం చేశారు. ప్రమాదకరమైన ప్రాంతాల్లో గానీ, భారీ చెట్ల కింద గానీ వాహనాలను నిలిపి ఉంచవద్దని సూచించారు. అర్నాబ్ తుఫాను మరింత బలపడి తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను అందుబాటులోకి తెచ్చారు.

కదిరి మున్సిపల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను

క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ శ్యాంప్రసాద్



కదిరి (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల సందడి నెలకొన్న వేళ, ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని పటిష్ట చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా, కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్యాంప్రసాద్ స్వయంగా సందర్శించి ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. పరిశీలన సందర్భంగా ఓటింగ్ కేంద్రంలోని ప్రాథమిక వసతులు, భద్రతా ప్రమాణాలు, మరియు ఓటర్లకు కల్పించిన సదుపాయాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న ఎన్నికల అధికారులతో సమావేశమై ఇప్పటివరకు నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళి, పోలింగ్ నమోదు వివరాలు మరియు కౌంటీల నిర్వహణ తీరుపై సమాచారాన్ని ఆరా తీసి తగిన సలహాలు అందించారు. అనంతరం, ఓటింగ్ ప్రక్రియకు ఎలాంటి విఘాతం కలగకుండా నిబంధనలకు అనుగుణంగా పూర్తి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఓటింగ్ కేంద్రం సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, పూర్తిస్థాయి భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక పోలీసు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

తిమ్మంపల్లి ఎంపీటీసీ స్థానంలో టీడీపీ ఏకగ్రీవ


విజయం.. 40 ఏళ్ల తర్వాత చరిత్రాత్మక పరిణామం!



తాడిపత్రి (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : అనంతపురం జిల్లా ఎల్లనూరు మండల పరిధిలోని తిమ్మంపల్లి ఎంపీటీసీ స్థానంలో తెలుగుదేశం పార్టీ చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఈ స్థానానికి జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రామలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సుమారు 40 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత తిమ్మంపల్లిలో టీడీపీ అభ్యర్థి ఏకగ్రీవం కావడం విశేషం. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సొంత గ్రామమైన తిమ్మంపల్లిలో ఈ విధమైన రాజకీయ పరిణామం చోటుచేసుకోవడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. జిల్లాల్లో మండలాల వ్యవస్థ ఏర్పాటైన నాటి నుంచి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాతి కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు వరుసగా తమ రాజకీయ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వచ్చాయి. ఎంతో కాలంగా ఇతర పార్టీల కోటగా ఉన్న ఈ స్థానంలో టీడీపీ అభ్యర్థి రామలక్ష్మి ఏకగ్రీవంగా గెలుపొందడంతో గ్రామంలోనూ, మండల రాజకీయాల్లోనూ కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. ఊహించని ఈ పరిణామంతో స్థానిక నాయకులు, రాజకీయ విశ్లేషకులు ఈ ప్రాంతంలో రాబోయే రోజుల్లో ఎలాంటి మార్పులు రానున్నాయనే దానిపై ఆసక్తిగా చర్చిస్తున్నారు.

ఎన్నికల అక్రమాలపై విచారణ జరపాలి

కలెక్టర్, ఎస్పీకి వై. వెంకటరామిరెడ్డి ఫిర్యాదు



గుంతకల్లు, (తెలుగు కలం) అక్టోబర్ 27 : గుంతకల్లు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల సమయంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై. వెంకటరామిరెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఎస్పీ పి. జగదీష్‌లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులకు అడ్డంకులు సృష్టించారని,అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని, టీడీపీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయని తెలిపారు.ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రానున్న మున్సిపల్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల దశ నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు గట్టి భద్రత కల్పించాలని వై. వెంకటరామిరెడ్డి కోరారు. అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్లకు అడ్డంకులు కల్పించడం వంటి ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు.ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణదుర్గం తిప్పేస్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి,యుగంధర్ రెడ్డి, సోమిరెడ్డి,జయరామిరెడ్డి, సాయిరాంరెడ్డి పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాను హెచ్చరిక గాజువాక ప్రజలకు సీఐ శ్రీ వాసు నాయుడు కీలక సూచనలు

గాజువాక (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : అర్నబ్ తుఫాను రాష్ట్ర దిశగా వేగంగా దూసుకొస్తున్న నేపథ్యంలో ప్రజల రక్షణే ధ్యేయంగా గాజువాక పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా గాజువాక పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ వాసు నాయుడు గారు మాట్లాడుతూ, తుఫాను కారణంగా సంభవించే ఎలాంటి అవాంఛనీయ ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడేందుకు పలు జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు. వర్షాలు మరియు ఈదురుగాలులు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలెవరూ బయటకు రాకూడదని, అనవసర ప్రయాణాలను పూర్తిగా నివారించాలని సూచించారు. బలమైన గాలుల సమయంలో ప్రమాదకరమైన చెట్లు, హోర్డింగులు, పాత గోడల కింద నిలబడటం గానీ, వాహనాలను పార్కింగ్ చేయడం గానీ చేయవద్దని హెచ్చరించారు. వాహనదారులు నీటితో నిండిన రహదారులు, పొంగిపొర్లుతున్న కల్వర్టులను దాటే ప్రయత్నం చేయకుండా, వాహనాలను నెమ్మదిగా నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ?విద్యుత్ ప్రమాదాల పట్ల తీవ్ర



అప్రమత్తత అవసరమని స్పష్టం చేస్తూ, తెగిపడిన విద్యుత్ తీగలు, స్తంభాలు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలోకి వెళ్లవద్దని కోరారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు సూచించిన వెంటనే సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని తెలిపారు. సముద్రంలో అలల ఉధృతి తీవ్రంగా ఉంటుందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, తీర ప్రాంత బీచ్‌లకు సందర్శకులు ఎవరూ వెళ్లకూడదని స్పష్టం చేశారు. ?ప్రతి ఒక్కరూ ఇంట్లో తాగునీరు, పొడి ఆహార పదార్థాలు, మందులు, టార్చ్‌లైట్, పవర్ బ్యాంక్ మరియు ముఖ్యమైన పత్రాలను సురక్షితంగా ఉంచుకోవాలని చెప్పారు. అదేవిధంగా, ఇళ్లలోని చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు మరియు రోగుల ఆరోగ్య భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తుఫాను సమయంలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు వార్తలు, పుకార్లను నమ్మవద్దని, కేవలం వాతావరణ శాఖ మరియు జిల్లా యంత్రాంగం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా ప్రమాదం జరిగినా, చెట్లు కూలినా లేదా ప్రజలు వరద నీటిలో చిక్కుకున్నా వెంటనే 112 అత్యవసర నంబర్‌కు సమాచారం అందించాలని సీఐ వాసు నాయుడు తెలిపారు. ప్రజల ప్రాణ ఆస్తి నష్టాలను నివారించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ మరియు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై గుంటూరు జిల్లా కలెక్టర్ తనిఖీలు

సర్వం సిద్ధం చేయాలని ఆదేశం

గుంటూరు (తెలుగు కలం) అక్టోబర్ 27 :ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ మంగళవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. గుంటూరు నగర పాలక సంస్థ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంగా ప్రతిపాదించిన గుంటూరు ఆంధ్రా ముస్లిం కళాశాలతో పాటు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్ లు, లెక్కింపు కేంద్రాలను ఆయన ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోనే స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ తనిఖీల్లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసులతో కలిసి ఆయన ఏర్పాట్లను నిశితంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ?ఎన్నికలకు సంబంధించి పంపిణీ, స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనాపరమైన లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. పంపిణీ కేంద్రంలో



ఎన్నికల సామగ్రి పూర్తి స్థాయిలో లభ్యమయ్యేలా చూసుకోవాలని, ఏ చిన్న సామాగ్రి కొరత కూడా రాకూడదని స్పష్టం చేశారు. విధులు నిర్వహించే పిఓలు, ఏపిఓలు మరియు ఇతర ఎన్నికల సిబ్బంది హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల విధుల నిమిత్తం విచ్చేసే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన ఫలహారం, మధ్యాహ్న భోజన వసతులు కల్పించాలని ఆదేశించారు. రూట్ ల వారీగా అవసరమైన వాహనాలను ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని, రిసెప్షన్ సెంటర్ వద్ద వాహనాల రాకపోకలపై స్పష్టమైన సీఎం ప్రణాళిక ఉండాలని పేర్కొన్నారు. ?రవాణా మరియు సామగ్రి అప్పగింత ప్రక్రియలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది వాహనం దిగిన వెంటనే ఆలస్యం లేకుండా నేరుగా రిసెప్షన్ కౌంటర్ వద్ద సామాగ్రిని సమర్పించేలా తగినంత మంది సిబ్బందిని నియమించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు హాల్స్ వద్ద భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సిసి కెమెరాల ఏర్పాటు పక్కాగా ఉండాలని, మీడియా ప్రతినిధుల సమాచారం కోసం ప్రత్యేక మీడియా కేంద్రాన్ని సైతం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సమాచారం, సామాగ్రి మార్పిడి ప్రక్రియ అంతా ప్రశాంతంగా, సునాయాసంగా పూర్తి కావడానికి అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు వీలుగా పటిష్టమైన యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, నగరపాలక సంస్థ కమిషనర్ పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర రావు, సి.పి.ఓ రాంబాబు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ సి.హెచ్.రమేష్, డి.ఎస్.పి ఎస్. కాంతా రావు, వెంకటేశ్వర్లు, మెప్మా పిఓ సింహాచలం తదితర వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం పట్టణ ఓటర్లకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి

కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

(తెలుగు కలం) అక్టోబర్ 27 :రాయదుర్గం పట్టణంలో గత రెండేళ్లలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకారంతో సుమారు రూ.260 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.?మంగళవారం రాయదుర్గం పట్టణంలోని 8, 10వ వార్డుల పరిధిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నప్పుడు ప్రజల నుంచి విశేషమైన సానుకూల స్పందన వస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని, ఆ ఫలాలను



గుర్తించిన ప్రజలందరూ కూటమికి మద్దతుగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు.?రాయదుర్గం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు. పట్టణంలో చేపడుతున్న ముఖ్యమైన అభివృద్ధి పనులను ఆయన వివరించారు అమృత్-2' పథకం ద్వారా పట్టణంలోని ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పించేలా నీటి సరఫరా వ్యవస్థ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రధాన రహదారుల అభివృద్ధి, డివైడర్ల నిర్మాణం మరియు వీధి దీపాల ఏర్పాటుతో పట్టణానికి కొత్త రూపు తీసుకొస్తున్నాం.ప్రతి వార్డులో సీసీ రహదారుల నిర్మాణం, మురుగునీటి కాలువలు మరియు ఇతర ప్రాథమిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిని బేరీజు వేసుకుని ఓటు వేయాలని ప్రజలను ఎంపీ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి రాయదుర్గం మరింత అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.?ఈ ప్రచార కార్యక్రమంలో కాలవ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్, పరిశీలకులు గుర్రప్ప, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతు, 8వ వార్డు అభ్యర్థి దబ్బిడి శివ, 10వ వార్డు అభ్యర్థి అన్నే వీరేశ్, నాయకులు అన్నే బసవరాజు, మెకానిక్ మల్లికార్జున, తిప్పేస్వామి, బంగి శంకర్, అగ్రహారం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు మనసు గెలిస్తేనే విజయం!

మొక్కుబడి ప్రచారం వద్దు.. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలవాలి.

ఎన్నికలను యుద్ధంలా భావించి, చివరి క్షణం వరకు పోరాడాలి.

కూటమి అభ్యర్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హితవు.

(తెలుగు కలం) అక్టోబర్ 27 : అభ్యర్థుల గెలుపు ఆయా వార్డుల్లో వారి వ్యక్తిగత శక్తి సామర్థ్యాలతో పాటు ఓటర్ల మనసులను గెలుచుకోవడంపై ఆధారపడి ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఎన్నికలను యుద్ధంలా భావించి, ఏమాత్రం సమయం వృథా చేయకుండా గెలుపే లక్ష్యంగా పని చేయాలని కూటమి అభ్యర్థులకు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశంతో పాటు బిజెపి, జనసేన మున్సిపల్ వార్డ్ అభ్యర్థులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల అభ్యర్థులందరూ సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేసి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ప్రచారాన్ని మొక్కుబడిగా నిర్వహించి, ఏదో చేశామంటే చేశామన్నట్లుగా వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అలాంటి నిర్లక్ష్య ధోరణి పార్టీకి, వ్యక్తిగతంగా తమకు కూడా చెడ్డపేరు తెస్తుందని స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ముందుగా తమ వార్డులోని ఓటర్ల పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఏయే సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు ఎంతమంది ఉన్నారు, వారిలో ఎంతమంది స్థానికంగా నివసిస్తున్నారు, ఉపాధి లేదా ఇతర పనుల నిమిత్తం ఎంతమంది ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారనే విషయాలను గుర్తించాలన్నారు. ఇతర ప్రాంతాల్లో



ఓటర్లలో విశ్వాసం పెరుగుతుందన్నారు. కేవలం వీధుల్లో తిరిగి ప్రచారం చేసినంత మాత్రాన సరిపోదని, ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి ఓట్లు అభ్యర్థించాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతోందని, కూటమి పార్టీలకు ప్రజల్లో బలమైన మద్దతు ఉందని పేర్కొన్నారు. అయితే, ఈ పరిస్థితులను చూసి తామే గెలిచిపోతామనే ధీమాతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అభ్యర్థులకు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రచారాన్ని తేలికగా తీసుకొని బాధ్యతారహితంగా వ్యవహరిస్తే ప్రతికూల ఫలితాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కొంతమంది అభ్యర్థుల్లో ఇప్పటికీ గెలుపుపై అతివిశ్వాసం, నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్లను కలవకుండా, ఓట్లు అభ్యర్థించకుండా ఉండిపోతే పోలింగ్ అనంతరం ఎదురయ్యే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఓటర్ల మనసులను ఎవరు గెలుచుకుంటారో వారే విజయానికి చేరువవుతారని పేర్కొన్నారు. ఇప్పటికీ కొంతమంది అభ్యర్థులు తమ వార్డుల్లోని ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో



తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కనీసం బి ఎల్ వో లతో కొంతసేపు మాట్లాడి, వారి ద్వారా ఓటర్ల సమగ్ర వివరాలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గెలుపుపై తపన, కష్టపడే తత్వం పోలింగ్ ముగిసే చివరి క్షణం వరకు కొనసాగాలని, అప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలుగుతామని స్పష్టం చేశారు. ప్రచారంలో అభ్యర్థుల బలం, బలగం స్పష్టంగా కనిపించాలన్నారు. ఏదైనా వార్డులో స్థానిక నాయకులు ప్రచారానికి సహకరించకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంబంధిత నాయకులతో మాట్లాడి వారిని కూడా ప్రచారంలో భాగస్వాములను చేస్తామని, తద్వారా కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికలను యుద్ధంలా భావించి, ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. చివరి వరకు పట్టుదలతో, సమన్వయంతో కృషి చేసినప్పుడే విజయతీరాలకు చేరుకోగలుగుతామని అభ్యర్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, పరిశీలకులు గుర్రప్ప,పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతు,అభ్యర్థుల బండి భారతి,ప్రశాంతి, సుమలత, కందే గోపి,సంపత్ కుమారి, ప్రవీణ్,డాక్టర్ శ్రీ రామి రెడ్డి, ప్రవీణ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ చక్రవర్తి ఎదుట ముగ్గురు ఏరియా కమిటీ మావోయిస్టుల లొంగుబాటు

చింతూరు (తెలుగు కలం) అక్టోబర్ 27 :ప్రతినిధి : పోలవరం జిల్లా చింతూరు డి.ఎస్.పి కార్యాలయంలో మంగళవారం పోలవరం ఎస్పీ కె. చక్రవర్తి ఎదుట ముగ్గురు ఏరియా కమిటీ మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడిస్తూ, లొంగిపోయిన వారిని మాడవి కోయింగ్ అలియాస్ రజని, హేమల హెడ్మా అలియాస్ దీపక్, కొవ్వాసి జోగి అలియాస్ గంగిగా గుర్తించినట్లు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులు 2013, 2014, మరియు 2017 సంవత్సరాలలో జరిగిన మఠం ఫారెస్ట్, సబ్‌ప్లాట్, వంగమెల్లి ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నట్లు ఎస్పీ తెలిపారు. వీరికి కళాజాతరల నిర్వహణతో పాటు తుపాకీ తూటాల అసెంబ్లింగ్‌లో ప్రత్యేక నైపుణ్యం ఉందన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలు, ఆచరణలోని వ్యత్యాసాలు, పార్టీలో నెలకొన్న కుల వివక్ష మరియు కొన్ని వర్గాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల అసంతృప్తి చె

ధర్మవరం మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడిన ఎస్పీ, జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల నిర్వహణపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 48 వార్డుల్లో, 45 పోలింగ్ లొకేషన్లు మరియు 134 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు. భద్రతా విశ్లేషణలో భాగంగా ఇందులో 7 ప్రాంతాలను హైపర్ సెన్సిటివ్‌గా, మరొక 14 ప్రాంతాలను సెన్సిటివ్ లొకేషన్లుగా గుర్తించారు. ఈ సున్నితమైన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఉంచడంతో పాటు, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధునాతన డ్రోన్ కెమెరాలు, సీసీటీవీ నెట్‌వర్క్‌ల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన రక్షణ వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల రోజున ధర్మవరం సబ్‌డివిజన్ సిబ్బందికి తోడుగా ఇతర పోలీస్ స్టేషన్ల నుంచి అదనపు బలగాలను రంగంలోకి దించుతున్నారు. స్థానిక పోలీసులతో పాటు సంబంధిత ప్రభుత్వ రవాణా, పరిపాలనా విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రత లకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే మూలకాలపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. ప్రక్రియ సమర్థవంతంగా ముగిసేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు లేదా అవాంఛనీయ సంఘటనలు గమనించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సతీష్ కుమార్ కోరారు.

రాయదుర్గంలో జోరందుకున్న కూటమి ఎన్నికల ప్రచారం!

25, 31, 32, 33వ వార్డుల్లో ఇంటింటికీ తిరిగిన ఎమ్మెల్యే కాలువ, ఎంపీ అంబికా

కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి



రాయదుర్గం (తెలుగు కలం) అక్టోబర్ 27 : రాయదుర్గం పట్టణంలో కూటమి ఎన్నికల ప్రచారం హోరెత్తింది. పట్టణంలోని 25, 31, 32, 33వ వార్డుల్లో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.?ఈ సందర్భంగా నాయకులు వార్డుల్లోని ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా 25వ వార్డు అభ్యర్థి నాయకుల ఆంజనేయులు, 31వ వార్డు అభ్యర్థి గొల్ల సావిత్రి, 32వ వార్డు అభ్యర్థి నాయకుల మురళీకృష్ణ, 33వ వార్డు అభ్యర్థి జావీద్‌లతో పాటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే, ఎంపీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ.. “రాయదుర్గం పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముఖ్య లక్ష్యం. పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు, పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రజలకు అండగా నిలిచే కూటమి అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి, అఖండ విజయాన్ని అందించాలి” అని కోరారు.?ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని దిగ్విజయం చేశారు.

సెల్ ఫోన్ వద్దన్నందుకే అలిగి వెళ్లిన మైనర్ అమ్మాయి..

24 గంటల్లోనే ఆచూకీ కనిపెట్టిన మల్కాపురం పోలీసులు



మల్కాపురం/ విశాఖపట్నం (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక మైనర్ బాలిక అదృశ్యం కేసును మల్కాపురం పోలీసులు అత్యంత సమర్థవంతంగా ఛేదించారు. శ్రీహరిపురానికి చెందిన 16 సంవత్సరాల మైనర్ బాలిక ఇటీవల నిరంతరం సెల్ ఫోన్ వాడుతుండటంతో, ఆమె ప్రవర్తనను గమనించిన కుటుంబ సభ్యులు తీవ్రంగా మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన ఆ బాలిక ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి అలిగి బయటకు వెళ్లిపోయింది. కుమార్తె కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో వెంటనే మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ నెల 25వ తేదీన మల్కాపురం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు కాగానే రంగంలోకి దిగిన మల్కాపురం సీఐ నరసింహారావు గారి మార్గదర్శకత్వంలో, దర్యాప్తు అధికారి ఎస్సై అప్పలనాయుడు గారు ప్రత్యేకాధికారులతో విచారణను వేగవంతం చేశారు. పోలీసు బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, టవర్ లొకేషన్ ఆధారాలను ఉపయోగించి బాలిక కదలికలను నిరంతరం పరిశీలించింది. సాంకేతిక విశ్లేషణ ద్వారా ఆ అమ్మాయి విజయవాడలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే స్పందించిన మల్కాపురం పోలీసులు విజయవాడకు వెళ్లి బాలికను సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదైన కేవలం 24 గంటల స్వల్ప వ్యవధిలోనే బాలికను విజయవాడ నుండి తీసుకువచ్చి, మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఆమె తల్లిదండ్రులకు సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి సురక్షితంగా అప్పగించారు. తమ కుమార్తె ఆచూకీని ఇంత తక్కువ సమయంలో కనిపెట్టి తమకు అప్పగించినందుకు బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మల్కాపురం సీఐ నరసింహారావు గారికి, ఎస్సై అప్పలనాయుడు గారికి మరియు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు నిరంతరం జాగ్రత్త వహించాలని, పిల్లలతో ప్రేమగా వ్యవహరిస్తూ వారికి అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు.

అవ్వాతాతల ఆశీర్వాదాలు.. ప్రజల ఆదరణే లక్ష్యం..!

సుల్తాన్‌పేటలో ఇంటింటికీ ఓటు అభ్యర్థించిన ఎంపీటీసీ అభ్యర్థి నార్వల స్వాతిలత



నార్వల (తెలుగు కలం) అక్టోబర్ 27 :నార్వల మండలం సుల్తాన్‌పేట మూడో వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి నార్వల స్వాతిలత మంగళవారం సాయంత్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ అవ్వా తాతలు, మహిళలు, యువత, పిల్లలు, పెద్దలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల ఆదరణను కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై వారి ఆశీర్వాదాలు తీసుకుంటూ, తనకు ఒక్క అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. స్వాతిలత ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ సాగిన ఈ ప్రచారం గ్రామంలో ఎన్నికల సందడిని మరింత పెంచింది.

గుత్తిలో కూటమి ప్రభంజనం

ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు టీడీపీ వశం



గుత్తి (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : అనంతపురం జిల్లా గుత్తి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీ కూటమి క్లీన్‌స్వీప్ సాధించి తమ రాజకీయ ఆధిక్యాన్ని చాటుకుంది. గుత్తి మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) పీఠాన్ని టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకోగా, జడ్పీటీసీ స్థానం కూడా ఖాతాలో చేరడంతో కూటమి శ్రేణుల్లో తీవ్ర ఉత్సాహం వ్యక్తమవుతోంది. గుత్తి మండల పరిధిలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, ఎన్నికల ప్రక్రియ ముగిసే సమయానికి ఏ ఒక్క స్థానంలోనూ ప్రతిపక్షాల నుంచి బలమైన పోటీ లేకపోవడంతో ఫలితం ఏకగ్రీవమైంది. మొత్తం 11 స్థానాల్లో 10 ఎంపీటీసీ స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు దక్కించుకోగా, మిగిలిన ఒక స్థానంలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. కూటమి ఒప్పందంలో భాగంగా సభ్యులందరూ ఏకాభిప్రాయానికి రావడంతో ఎంపీపీ స్థానం కూడా టీడీపీకి ఏకగ్రీవమైంది. మరోవైపు మండల స్థాయి కీలక ప్రజాప్రతినిధి పదవి అయిన జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి స్వాతి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తీరేసరికి స్వాతికి పోటీగా ఇతర పార్టీల అభ్యర్థులు ఎవరూ రేసులో లేకపోవడంతో రిటర్నింగ్ అధికారులు ఆమె ఎన్నికను అధికారికంగా ఖరారు చేశారు. ఒకే దఫాలో ఎంపీపీతో పాటు 11 ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాన్ని ఏకగ్రీవంగా సాధించడంతో గుత్తి మండలంలో కూటమి నేతలు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. నాయకులందరి సహకారం, ప్రజల నమ్మకమే ఈ చారిత్రాత్మక విజయానికి కారణమని గెలుపొందిన అభ్యర్థులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

మొదలైన తుపాను ప్రభావం..

విశాఖలో విరిగిపడుతున్న చెట్లు, ఉత్తరాంధ్రలో హై అలర్ట్

ఉత్తరాంధ్రపై అర్ణబ్ తుపాను పంజా

విశాఖలో ఈదురుగాలులకు నేలకూలిన చెట్లు, బీచ్‌ల మూసివేత

యానాం సమీపంలో రేపు తీరం దాటనున్న అతి తీవ్ర తుపాను

కోస్తా జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు, సహాయక కేంద్రాల ఏర్పాటు

ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు



అర్ణబ్ తుపాను ప్రభావం ఉత్తరాంధ్ర జిల్లాలపై, ముఖ్యంగా విశాఖపట్నంపై స్పష్టంగా కనిపించడం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం నగరంలోని పలు ప్రాంతాలను ముంచెత్తింది. గాలి తీవ్రతకు మహారాణిపేట అంగడిదిబ్బ వద్ద ఓ చెట్టు విరిగి పాన్ షాపుపై పడటంతో అది ధ్వంసమైంది. రామ్ నగర్ సేవాసదన్ స్కూల్ సమీపంలో మరో చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు విశాఖలోని ఆర్‌కే బీచ్, రుషికొండ బీచ్‌లను పూర్తిగా మూసివేశారు. పర్యాటకులు, స్థానికులు సముద్ర తీరానికి రావద్దని తీవ్రంగా హెచ్చరించారు. తుపాను ప్రభావం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ అధికంగా ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, గార, లావేరు, ఆమదాలవలస, పొందూరు సహా 12 మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 4.65 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ వరి పంట కోతకు సిద్ధంగా ఉండగా, ఈదురుగాలులకు పంట నేలవాలుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి వరి కోతలు చేపట్టవద్దని వ్యవసాయ అధికారులు సూచించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా పరిస్థితిని సమీక్షిస్తూ, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విజయనగరం జిల్లాలోనూ పలుచోట్ల ఈదురుగాలులతో వర్షాలు పడుతుండటంతో, కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఈరోజు, రేపు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తీరప్రాంత, లోతట్టు గ్రామాల్లోని ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, సహాయక కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. మూడు జిల్లాల్లో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌లు పనిచేయాలని, సహాయక కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, తుపాను బలహీనపడిన తర్వాత గ్రామస్థాయిలో ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేయాలని పేర్కొన్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం.. 'అర్ణబ్' అతి తీవ్ర తుపానుగా మారి, అక్టోబర్ 28వ తేదీ మధ్యాహ్నానికి బాపట్ల, విశాఖపట్నం మధ్య యానాం సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. అధికారులు ఇప్పటికే బాపట్ల జిల్లాలోని చీరాల, ఓడరేవు, రామాపురం బీచ్‌లను మూసివేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించి,

నక్కనదొడ్డి ఎంపీటీసీ పెద్దక్కకు ఘనంగా అభినందనలు

నూతనంగా ఎన్నికైన పెద్దక్క, మల్లికార్జున్‌కు నాయకుల శుభాకాంక్షలు



గుంతకల్లు, (తెలుగు కలం) అక్టోబర్ 27 :గుంతకల్లు నియోజకవర్గంలోని నక్కనదొడ్డి ఎంపీటీసీగా ఎన్నికైన పెద్దక్క, నల్ల దాసరపల్లి మల్లికార్జున్‌లకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు నారాయణస్వామి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కె. రామప్ప, కనకవీటి మోహన్,మల్లికార్జున్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.ం

స్థానిక ఎన్నికల వేళ గ్రామీణ ప్రాంతాల్లో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగించాలి: ఎస్సై నబి రసూల్

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



బొమ్మనహాలు (తెలుగు కలం) అక్టోబర్ 27 :రానున్న స్థానిక సంస్థల (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలను పురస్కరించుకుని పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బొమ్మనహాలు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం స్థానిక ఎస్సై నబి రసూల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శ్రీధర్ గట్ట, సింగేపల్లి, ఉప్పర హాల్ గ్రామాల్లో పర్యటించి ప్రజలతో సమావేశమయ్యారు.?ఈ సందర్భంగా ఎస్ఐ నబి రసూల్ మాట్లాడుతూ... ఎన్నికలను ఎలాంటి ఘర్షణలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా పూర్తి చేసుకోవాలని ప్రజలను కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రజలలో ధైర్యం, భరోసా కల్పించేందుకు ఆయా గ్రామాల్లో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు.గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా లేదా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్థానిక పోరు ప్రశాంతంగా జరగాలి

రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ

కణేకల్లు మండలం కాలెకుర్తి, మాల్యం గ్రామాల్లో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్, గ్రామసభ



కణేకల్లు (తెలుగు కలం) అక్టోబర్ 27 :ఎన్నికలంటే సమరం కాదు.. రణరంగం అంతకంటే కాదు.. ఎన్నికలంటే అభివృద్ధి, సుపరిపాలన” అని రాయదుర్గం రూరల్ సీఐ కె. వెంకటరమణ వ్యాఖ్యానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని ప్రజలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.?మంగళవారం కణేకల్లు ఎస్సై వై. నాగమధు మరియు పోలీసు సిబ్బందితో కలసి మండల పరిధిలోని కాలెకుర్తి, మాల్యం గ్రామాల్లో పోలీసులు భారీ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమై (గ్రామసభ) ఎన్నికలపై అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి ఆశలు, ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పాక్షికంగా ఓటు వేయాలని కోరారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, నేరాల నివారణకు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలు

తొలిరోజే పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో విశేష స్పందన

అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 27 :ప్రతినిధి : అనంతపురము నగరపాలక సంస్థ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ప్రారంభమైంది. కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో మొదటిరోజే ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. తొలి రోజు నిర్వహించిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 234 మంది అర్హులైన అధికారులు మరియు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 39 మంది సర్వీస్ ఓటర్లు కాగా, 195 మంది వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం అక్టోబర్ 29 వరకు ప్రతిరోజూ ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పనిచేస్తుందని అధికారులు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటూ ఇప్పటివరకు ఓటు వేయని మిగిలిన ఉద్యోగులు, అధికారులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే సిబ్బంది తమ అవసరమైన గుర్తింపు పత్రాలతో పాటు ఎన్నికల విధి కేటాయింపు ఉత్తర్వులను తప్పనిసరిగా తీసుకురావాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

ముద్దినాయనిపల్లిలో గ్రామసభ

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని పిలుపు



కళ్యాణదుర్గం (తెలుగు కలం) అక్టోబర్ 27 : ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముద్దినాయనిపల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. రాబోయే ఎన్నికలు ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా, సజావుగా జరిగేలా గ్రామ ప్రజలు అందరూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల నిబంధనలు మరియు ఎన్నికల నేరాల పైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరూ కూడా ఎలాంటి గొడవలకు, వివాదాలకు పాల్పడరాదని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చిన్న చర్యకైనా దూరంగా ఉండాలని స్పష్టం చేస్తూ, అందరి ఐక్యతతో ఎన్నికలను ప్రశాంతంగా ముగించుకోవాలని పిలుపునిచ్చారు.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

బుధవారం 28 - 10 - 2026

పగటిపూట ఎండలు రాత్రికి పడిపోతున్న ఉష్ణోగ్రతలు తెలంగాణలో మొదలైన చలి

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శివారు ప్రాంతాలు, ఐటీ కారిడార్ పరిసరాల్లో చలి గాలులు వీస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా గత రెండు మూడ్రోజులుగా చలి ప్రభావం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగరంపై కూడా చలి ప్రభావం ఉంది. పగటి పూట ఎండ తీవ్రత అధిక స్థాయిలోనే కొనసాగుతున్నా, రాత్రి ఏడు దాటగానే ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతున్నాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

పటాన్‌చెరులో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రత

శివారు ప్రాంతాలు, ఐటీ కారిడార్ వంటి పరిసరాల్లో చలి గాలుల ప్రభావం ఎక్కువగానే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు ప్రాంతంలో కనిష్ఠ ఉష్ణోగ్రత ఏకంగా 13 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవడం ఆందోళనకరంగా మారింది. ఇక్కడి



సాధారణ ఉష్ణోగ్రత కంటే ఇది 5.3 డిగ్రీలు తక్కువగా నమోదైంది.

పలు ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా

ఇక రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో సైతం చలి ప్రభావం తీవ్రంగా ఉంది. అక్కడ 15.0 డిగ్రీల సెల్సియస్ అంటే సాధారణం కంటే 3.6 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ముఖ్యమైన ప్రాంతాల్లో వాతావరణం కాస్త నిలకడగా ఉంది. హైదరాబాద్ కేంద్రంగా 19.6 డిగ్రీలు, హకీంపేటలో 19.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రాత్రి నమోదయ్యాయి. మేడ్చల్ జిల్లాలోని దుండిగల్‌లో 18 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పరిసరాల్లో మాత్రం సాధారణం కంటే 4 డిగ్రీలు ఎక్కువగా అంటే 22 డిగ్రీల సెల్సియస్ నమోదు అయ్యింది.

బయట నడక వద్దు

ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో చలి పెరుగుతున్న నేపథ్యంలో గుండెకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉదయాన్నే ఆరు బయట తిరగకపోవడం ఉత్తమమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యాయామం చేయొద్దని చెబుతున్నారు. చల్లదనంతో గుండె రక్తాన్ని పంపింగ్ చేయడంతో సమస్యలు తలెత్తే ప్రమాదముందని సూచిస్తున్నారు. దీంతో గుండెపోటు కూడా వచ్చే ప్రమాదముంటుందని అంటున్నారు. వృద్ధాప్యంలో ఉన్నవాళ్లు చలికాలంలో తెల్లవారుజామునే వాకింగ్‌కు వెళ్లొద్దని, వెచ్చటి దుస్తులు వేసుకుని ఎండ వచ్చిన తర్వాతే నడవాలన్నారు. ధ్యానం, యోగా లాంటివి చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.

వైద్యం కోసం పశ్చిమబెంగాల్ నుంచి హైదరాబాద్‌కు

డబ్బులు చాలక తల్లీకుమార్తెల చోరీల బాట

పశ్చిమ బంగాల్‌కు చెందిన తల్లీకుమార్తెలు భర్త ఆసుపత్రి ఖర్చుల కోసం దొంగతనాలకు పాల్పడ్డారు. చోరీలపై నిఘా పెట్టిన జీఆర్పీ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వారిద్దరూ తల్లీకుమార్తెలు. నాలుగు నెలల క్రితం బంగాల్ నుంచి హైదరాబాద్ వచ్చారు. రైల్వే స్టేషన్‌లలో రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీ చేసిన సొత్తును ప్రముఖ ఆస్పత్రిలో బిల్లు కడుతున్నారు. ఇంతకీ ఎవరు వారు ఎందుకు దొంగతనాలకు పాల్పడుతున్నారు ఆస్పత్రిలో డబ్బును ఎందుకు కడుతున్నారుపశ్చిమ బెంగాల్‌కు చెందిన జమున భర్త తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు ఈ ఏడాది జులైలో కుమారుడు ఆనంద్, కుమార్తె మాలతితో కలిసి హైదరాబాద్‌కు వచ్చారు. గచ్చిబౌలి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటూ ప్రముఖ ఆసుపత్రిలో తండ్రికి చికిత్స అందిస్తున్నారు. చికిత్సకు ఖర్చులు పెరిగిపోవడం, ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో వారంతా దైలమాలో పడ్డారు. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో రద్దీగా ఉండే రైల్వేస్టేషన్‌లు, బస్ స్టేషన్లలో ప్రయాణికుల హడావిడిని ఆసరాగా చేసుకుని తల్లీకుమార్తెలు దొంగతనాలకు ఒడిగట్టారు.

ప్రయాణికుల రద్దీని అనుకూలంగా మార్చుకున్న తల్లీకుమార్తె

గతంలోనూ వీరికి దొంగతనాలు చేసిన అనుభవం ఉండటంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని తల్లీకుమార్తెలు అనుకూలంగా మార్చుకున్నారు. ముఖ్యంగా ప్రయాణికులు రైలెక్కే సమయంలో మహిళలను లక్ష్యంగా చేసుకునేవారు. హ్యాండ్‌బ్యాగులు, లగేజీ బ్యాగుల జిప్పులను చాకచక్యంగా తెరిచి అందులోని బంగారు ఆభరణాలు, నగదును కాజేసే వారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ముందుగా కుమార్తె మాలతి చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ, ఎవరైనా తమను అనుమానిస్తున్నారా పోలీసులు అటువైపు వస్తున్నారా అనే విషయాలపై నిఘా పెట్టేది. తల్లి జమునా రద్దీలో ప్రయాణికులను అనుసరిస్తూ బ్యాగుల్లోని విలువైన వస్తువులను అపహరించేదని పోలీసులు గుర్తించారు.

నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న చోరీలపై నిఘా పెట్టిన జీఆర్పీ పోలీసులు, ఆర్‌పీఎఫ్ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెంబర్-1లో అనుమానాస్పదంగా తిరుగుతున్న జమున, మాలతిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా చోరీలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. నిందితుల నుంచి 7 తులాల బంగారు ఆభరణాలు, రూ.10,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన సొత్తు విలువ దాదాపు రూ.10 లక్షల పైనే ఉంటుందని తెలిపారు. నిందితులిద్దరినీ



అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీసులు వెల్లడించారు.పశ్చిమ బంగాల్‌కు చెందిన తల్లి జమున, కుమార్తె మాలతిలను అరెస్ట్ చేశాం. జమున భర్త తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. 70 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10,000 నగదు స్వాధీనం చేసుకున్నాం. – సాయి ఈశ్వర్ గౌడ్, సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ రైల్వే స్టేషన్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైలెక్కే సమయంలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది హోంమంత్రి అనిత

ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్నబ్ హై అలర్ట్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే అతి తీవ్రతుపాను 'అర్నబ్'ను ఎదుర్కొనేందుకు రాష్ట్ర యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. విపత్తు నిర్వహణకు సంబంధించిన శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అత్యవసర సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు: ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలను అవసరమైనప్పుడు వెంటనే తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అత్యవసర సహాయం కోసం



విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 1070, 112ను సంప్రదించాలని సూచించారు.

నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలి: మంత్రి గొట్టిపాటి

ఆర్నబ్ తుపాను వేళ విద్యుత్ శాఖలో నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవి అధికారులను ఆదేశించారు. ఎక్కడ విద్యుత్ స్తంభాలు కూలిపోయినా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టేందుకు తగినన్ని స్తంభాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావం లేని ప్రాంతాల నుంచి సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు తరలించి అందుబాటులో ఉంచాలని సూచించారు. నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ విద్యుత్ వ్యవస్థకు జరిగే నష్టాన్ని వీలైనంత తగ్గించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని, ఎక్కడా ప్రాణనష్టం సంభవించకుండా సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినా, అంతరాయం ఏర్పడినా ప్రజలకు ముందుగానే సమాచారం అందించాలని మంత్రి గొట్టిపాటి రవి ఆదేశించారు.తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. మనమిత్ర నెంబర్ 9552300009 నంబర్‌కు హాయ్ అని మెసెజ్ చేసి సేవల జాబితాలో అర్నబ్ సైక్లోన్ ఇష్యూస్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. రిపోర్ట్ ఇష్యూస్, కన్ఫర్మ్, రిజిస్ట్రేషన్ ఆప్షన్లను వరుసగా ఎంపిక చేసుకోవాలి. అక్కడ పేరు, జిల్లా, మండలం వివరాలతో పాటు సమస్యను నమోదు చేయాలి. సమస్యకు సంబంధించిన ఫొటోలు కూడా అప్‌లోడ్ చేయొచ్చు.

సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబు

3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా కొలిచే అమ్మవారి ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన సిరిమానోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి విజయనగరం ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా కొలిచే అమ్మవారి ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన సిరిమానోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకను తిలకించేందుకు భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు పైడితల్లి అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మాన్సాస్ ట్రస్టు తరఫున పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తెలు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, విద్యావతి దేవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు కోటలోని శ్రీ ఆంజనేయస్వామి, లక్ష్మీదేవి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు సైతం అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.సిరిమానోత్సవానికి విశిష్ట స్థానం : పైడితల్లి అమ్మవారి పండుగలో సిరిమానోత్సవానికి విశిష్ట స్థానం ఉంది. ఏటా విజయదశమి అనంతరం వచ్చే మంగళవారం నిర్వహించే ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. సిరిమానును అధిరోహించిన అమ్మవారి పూజారి ఊరేగింపులో పాల్గొనడం ఈ ఉత్సవంలో ప్రధాన ఘట్టం. ఈ సిరిమానోత్సవానికి మూడు లక్షల మంది వరకు భక్తులు వస్తారన్న అంచనాతో 3,500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవ ప్రాంతంలో రద్దీని నియంత్రించడం, భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా చూడటం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంపై దృష్టి సారించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయి.సిరిమానోత్సవాన్ని సమయానికి పూర్తి చేయడం కోసం



ప్రయత్నిస్తున్నాం. లైట్ ఉన్నప్పుడయితే ఎక్కువ మంది చూడటానికి అవకాశం ఉంటుంది. ఏ విధమైన దొంగతనాలు జరగకుండా ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటల వరకు సిరిమాను ఆలయం దగ్గరికి చేర్చడానికి ప్రయత్నిస్తున్నాం. 3 గంటల నుంచి సిరిమా ఊరేగింపు మొదలు పెట్టి సాయంత్రం 5 గంటలకల్లా పూర్తి చేయాలనే ఉద్దేశంతో అన్ని డిపార్ట్‌మెంట్‌లతో కలిసి పని చేస్తున్నాం. – శిరీష, ఆలయ ఈవో

సమస్య ఉంటే ఫిర్యాదు చెయ్యండిలా తుపాను వేళ మనమిత్ర సేవలు


తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. 9552300009 నంబర్‌కు మెసెజ్ చేసి అర్నబ్ సైక్లోన్ ఇష్యూస్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. తుపాను వేళ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏదైనా సమస్యలుంటే మనమిత్ర ద్వారా ఫిర్యాదు చేయొచ్చని అధికారులు సూచించారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా వైద్యారోగ్య శాఖ అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఆ నంబర్‌కి ఫిర్యాదు: తుపాను వల్ల ఏదైనా సమస్య ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ ద్వారా అవకాశం కల్పించింది. మనమిత్ర నెంబర్ 9552300009 నంబర్‌కు హాయ్ అని మెసెజ్ చేసి సేవల జాబితాలో అర్నబ్ సైక్లోన్ ఇష్యూస్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. రిపోర్ట్ ఇష్యూస్, కన్ఫర్మ్, రిజిస్ట్రేషన్ ఆప్షన్లను వరుసగా ఎంపిక చేసుకోవాలి. అక్కడ పేరు, జిల్లా, మండలం వివరాలతో పాటు సమస్యను నమోదు చేయాలి. సమస్యకు సంబంధించిన ఫొటోలు కూడా అప్‌లోడ్ చేయొచ్చు.ఫిర్యాదును స్థానిక అధికారులకు పంపించి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆర్టీజీఎస్ అధికారులు చెప్పారు. మరోవైపు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఉప ఆరోగ్య కేంద్రాల నుంచి భోదనాసుపత్రుల వరకు 6,431 అత్యవసర పడకలు, 630 వైద్య బృందాలు, 254 అంబులెన్సులు, 136 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు, 326 సంచార వాహనాలను సిద్ధం చేసింది.మంత్రుల సూచనలు: తుపాను వేల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు నారాయణ, సంధ్యారాణి అధికారులకు సూచించారు. చెట్ల కింద, గుట్టల సమీపంలో, భారీ హోర్డింగ్‌ల వద్ద నిలబడవద్దని హెచ్చరించారు. రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. మరోవైపు తుపాను దృష్ట్యా పలు జిల్లాల కలెక్టర్లు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ ఆహారం, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా పెట్టర్లకు తరలించాలని నిర్దేశించారు. ఆరోగ్య, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు.కాకినాడ జిల్లా కలెక్టర్



హరేందీర ప్రసాద్, పాడా పీడీ శివరాం ప్రసాద్ ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. సుమారు 3 వేల మంది సిబ్బందిని అందుబాటులో ఉంచి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌పై ఫిర్యాదు

నెటిజన్ల విమర్శలతో వెనక్కి తగ్గిన హైదరాబాద్ పోలీసులు




హైదరాబాద్‌లో ఓ వాహనానికి ఉన్న ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌పై వచ్చిన ఫిర్యాదుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పందించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. సోషల్ మీడియాలో నెటిజన్లు తప్పుబట్టడంతో, పోలీసులు తమ మొదటి స్పందనను తొలగించి, తప్పును సరిదిద్దుకున్నారు. నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. వివరాల్లోకి వెళితే.. పంజాగుట్ట సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ఓ ఎలక్ట్రిక్ వాహనం ఫొటోను ఓ వ్యక్తి 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు. ఆ వాహనం నంబర్ ప్లేట్‌పై అంకెలను ' (శ్రీ) అని కనిపించేలా స్టైలిష్‌గా మార్చారు. ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ, సదరు యూజర్ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులను ట్యాగ్ చేసి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన ట్రాఫిక్ పోలీసులు.. "వాహనం వెనుక నుంచి ఫొటో తీయడం వల్ల ఉల్లంఘన స్పష్టంగా కనిపించడం లేదు. దయచేసి వాహనం ముందు వైపు ఫొటో పంపగలరు" అని రిప్లై ఇచ్చారు. పోలీసుల ఈ సమాధానంపై నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. ఫ్యాన్సీగా మార్చిన నంబర్ ప్లేటే ఉల్లంఘన అని, అది ఫొటోలో స్పష్టంగా కనిపిస్తున్నా ముందు వైపు ఫొటో ఎందుకని ప్రశ్నిస్తూ విమర్శలు గుప్పించారు.నెటిజన్ల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. తాము మొదట ఇచ్చిన సమాధానాన్ని డిలీట్ చేశారు. అనంతరం కొత్తగా మరో ప్రకటన విడుదల చేశారు. "ఉల్లంఘనను మా దృష్టికి తెచ్చినందుకు ధన్యవాదాలు. నంబర్ ప్లేట్‌పై అక్షరాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ముందు, వెనుక రెండు నంబర్ ప్లేట్లకూ నిబంధనలు వర్తిస్తాయి. వాహనం వివరాలు సేకరించాం. మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. వాహనాలకు ప్రభుత్వం నిర్దేశించిన 'హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు' (హెచ్ఎస్ఆర్‌పీ) మాత్రమే ఉపయోగించాలని ఈ సందర్భంగా పోలీసులు మరోసారి స్పష్టం చేశారు.

ఈటల రాజేందర్ పాదయాత్రకు బ్రేక్.. అనుమతి నిరాకరించిన పోలీసులు



మల్కాజ్‌గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ నేత ఈటల రాజేందర్ తలపెట్టిన "మహా పాదయాత్ర"కు పోలీసులు అనుమతి నిరాకరించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈరోజు ఉదయం ఈ యాత్ర ప్రారంభం కావాల్సి ఉండగా, చివరి నిమిషంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ నుంచి నాలుగు రోజుల పాటు ఈ పాదయాత్ర జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా ఈటల రాజేందర్ ఉదయాన్నే ఏదులాబాద్ చేరుకుని, స్థానిక రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 5,000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, పోలీసులు ఆయనను అడ్డుకున్నారు.పోలీసుల చర్యపై ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకునే హక్కు తనకుందని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసి అనుమతి కోరినట్లు వెల్లడించారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇదే జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పార్లమెంటులో మాట్లాడారని ఈటల గుర్తుచేశారు. నాడు రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశంపైనే ఇప్పుడు తాను పాదయాత్ర చేస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.పోలీసుల అనుమతి నిరాకరణ నేపథ్యంలో పాదయాత్ర ముందుకు సాగుతుందా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. ఈ క్రమంలో ఏదులాబాద్‌లో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

అరుణాచల్ ఉద్రిక్తతలు.. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వెల్లువ!



అరుణాచల్ ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి భారత, చైనా సైనికుల మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతోందన్న వార్తల నేపథ్యంలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వెల్లువెత్తుతోంది. భారత సైన్యానికి నష్టం వాటిల్లినట్లు, చైనా బలగాలు ముందుకు చొచ్చుకొచ్చినట్లు చిత్రీకరిస్తూ పలు నకిలీ వీడియోలు, పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ తప్పుడు ప్రచారాలను భారత సైన్యం, కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించాయి.అరుణాచల్‌లోని పలు ప్రాంతాల్లో జులై నుంచి ఇరు దేశాల సైనికుల మధ్య స్వల్ప ఘర్షణలు జరుగుతున్నాయని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ ఇటీవల అక్టోబర్ 22న ధ్రువీకరించారు. నిర్ణీత పెట్రోలింగ్ మార్గాల నుంచి చైనా బలగాలు పక్కకు జరగడం వల్లే సరిహద్దుల్లో అప్పుడప్పుడు ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయని, వీటిని పరిష్కరించుకోవడానికి ఇరు దేశాల మధ్య వ్యవస్థలు ఉన్నాయని విదేశాంగ శాఖ కూడా పేర్కొంది.ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని, కొన్ని తప్పుడు వీడియోలు, పోస్టులు వైరల్ అవుతున్నాయి. లెఫ్టినెంట్ జనరల్ గిరీశ్ కాలియాకు సంబంధించి డిజిటల్‌గా మార్పులు చేసిన ఒక వీడియోను ప్రచారంలో పెట్టారు. ఇందులో ఆయన అసఫిలా, లాంగ్జూ వంటి ప్రాంతాలు చైనా నియంత్రణలో ఉన్నాయని చెప్పినట్లు చూపించారు. అయితే, ఇది 2023లో జమ్మూకశ్మీర్‌లోని ఆపరేషన్లకు సంబంధించిన వీడియో అని, దాన్ని మార్ఫింగ్ చేశారని ఆర్మీ స్పష్టం చేసింది.అదేవిధంగా, కర్ణాటకలో జరిగిన ఓ కౌంటర్-టెర్రరిజం డ్రిల్ వీడియోను చూపిస్తూ, అరుణాచల్‌లో భారత సైనికులను చైనా దళాలు తనిఖీ చేస్తున్నట్లుగా తప్పుడు ప్రచారం చేశారు. సిక్కింలోని నాథూ లా పాస్ వద్ద అధికారికంగా వెళ్తున్న వాణిజ్య వాహనాల ఫుటేజీని చైనా చొరబాటుగా చిత్రీకరించారు. భారత సైన్యం అధికారిక ఫ్యాక్ట్-చెక్ విభాగం, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ తప్పుడు ప్రచారాలను ఖండించాయి.ఈ పోస్టులలో కొన్ని పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఖాతాల నుంచి వస్తున్నాయని ఆర్మీ ఫ్యాక్ట్-చెక్ యూనిట్ గుర్తించింది. పాత వీడియోలకు తప్పుడు క్యాప్షన్లు జోడించడం, ఏఐ సాయంతో మార్పులు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో, సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి సమాచారాన్నైనా షేర్ చేసే ముందు దాని వాస్తవికతను సరిచూసుకోవాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజా ప్రయోజన ప్రచారానికి డబ్బు తీసుకుంటారా..

“గుండె ఆరోగ్యం నుంచి బరువు తగ్గడం వరకు”

నేలపై కూర్చొని తింటే కలిగే లాభాలివే!

కింద కూర్చొని తినడం పాతకాలపు అలవాటు అని కొట్టిపారేస్తున్నారా

కానీ వీటి వల్ల కలిగే లాభాలు తెలుసుకుంటే మాత్రం

కచ్చితంగా ఫాలో అవుతారట



ప్రస్తుతం మెజార్టీ ప్రజల ఇళ్లల్లో డైనింగ్ టేబుల్స్? కామన్? అయ్యాయి. చాలా మంది వాటి మీద కూర్చొనే భోజనం చేస్తుంటారు. ఇవి లేని వారు కుర్చీలు, సోఫాలు, మంచాలు ఇలా పైన కూర్చొని తింటుంటారు. కానీ కింద కూర్చొని మాత్రం తినరు. పైపెచ్చు కింద కూర్చొని తినడం పాతకాలపు అలవాటు అని కొట్టిపారేస్తుంటారు. అయితే, కుర్చీ కంటే నేలపై కూర్చొని తినడం ఆరోగ్యానికి మంచిదంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చొవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని తెలియజేస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.ఎత్తు మీద కంటే నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోయే అవకాశం ఉంటుందని తెలుపుతున్నారు. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయని పేర్కొంటున్నారు. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందని వివరిస్తున్నారు.కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ ప్రక్రియలో భాగంగా భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం వంటి కదలికల వల్ల పొత్తికడుపు కండరాలు ఉత్తేజితమవుతాయని, దీంతో ఆహారం సులభంగా అరిగి జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని వివరిస్తున్నారు.కింద కూర్చొని తినడం వల్ల బరువు కూడా తగ్గొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ పంపించే వేగస్? నాడి ఉంటుందని.. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందంటున్నారు. కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటామని, ఫలితంగా బరువు అదుపులో ఉండే అవకాశమూ ఉంటుందంటున్నారు.ఎత్తు మీద కూర్చున్నప్పుడు రక్తం కాళ్ల వైపుగా ప్రవహిస్తుంది. అదే కింద కూర్చొని (ముఖ్యంగా సుఖాసనం లేదా పద్మాసనంలో) తినేటప్పుడు, కాళ్లకు వెళ్లే రక్త ప్రసరణ తగ్గి, గుండె సహా ఇతర ప్రధాన అవయవాలకు రక్తం సరఫరా అవుతుందని, ఫలితంగా గుండెపై అనవసర ఒత్తిడి తగ్గి.. గుండె ఆరోగ్యంగా ఉంటుందని వివరిస్తున్నారు.కింద కూర్చోవడం వల్ల వెన్నెముక నిటారుగా ఉంటుందని, భుజాలు వెనక్కి ఉంటాయని.. ఇది శరీర భంగిమను మెరుగుపరచడమే కాకుండా కీళ్లు, కండరాలను దృఢంగా ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు.ప్రతిరోజూ మూడు పూటల నేల మీద కూర్చొని తినడం, లేవడం వల్ల మోకాళ్లు, తుంటి, చీలమండల కీళ్లు నిరంతరం కదులుతాయని.. ఇది కీళ్లలో సహజమైన లూబ్రికేషన్‌ను పెంచి, వయసు పెరిగినా కీళ్ల నొప్పులు రాకుండా కాపాడుతుందని చెబుతున్నారు.విడివిడిగా తినడం కంటే కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తింటే, మనసుకు చాలా ప్రశాంతంగా ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది పరోక్షంగా అనుబంధాలను పెంచుతుందని వివరిస్తున్నారు. చివరగా కింద కూర్చొని తినడం వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉన్నా, నడుము నొప్పి సహా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న వారు మాత్రం వైద్యుల సలహా, తమ సౌకర్యం మేరకు ఎక్కడ వీలుగా ఉంటే అక్కడ కూర్చొని తినడం మంచిదంటున్నారు.

డెంటల్ ఇంప్లాంట్ల మొండి ఇన్ఫెక్షన్లకు కారణమిదే.. శాస్త్రవేత్తల కీలక ఆవిష్కరణ

డెంటల్ ఇంప్లాంట్ల నుంచి వెలువడే టైటానియం కణాలు రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తున్నాయని వెల్లడి

ఈ కణాలు బ్యాక్టీరియాను నాశనం చేసే రోగనిరోధక కణాల పనితీరును బలహీనపరుస్తాయి

దీనివల్ల మొండి ఇన్ఫెక్షన్లు, ఎముకల నష్టం జరుగుతున్నట్టు పరిశోధనలో గుర్తింపు

ఇంప్లాంట్లు సురక్షితమేనని, నిపుణుల సలహాలు పాటించడం ముఖ్యమని స్పష్టీకరణ



డెంటల్ ఇంప్లాంట్లు చేయించుకున్న వారిలో కొందరికి వచ్చే ఇన్ఫెక్షన్లు ఎందుకు అంత మొండిగా తయారవుతాయి? యాంటీబయాటిక్స్ వాడినా ఎందుకు తగ్గవు? అనే ప్రశ్నలకు అమెరికాలోని రట్జర్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు సమాధానం కనుగొన్నారు. ఇంప్లాంట్ల నుంచి వెలువడే అతి సూక్ష్మమైన టైటానియం కణాలే రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీసి, ఇన్ఫెక్షన్‌ను తీవ్రతరం చేస్తున్నాయని వారి పరిశోధనలో తేలింది. ఈ ఆసక్తికర అధ్యయనం ‘పీఎన్ఏఎస్ నెక్సస్’ అనే జర్నల్‌లో ప్రచురితమైంది.సాధారణంగా దంతాలు కోల్పోయిన వారికి డెంటల్ ఇంప్లాంట్లు ఒక మంచి పరిష్కారం. అయితే, వీటిని అమర్చుకున్న వారిలో దాదాపు 10 నుంచి 20 శాతం మంది పెరి-ఇంప్లాంటైటిస్ అనే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. ఇంప్లాంట్ చుట్టూ ఉన్న చిగుళ్లు, ఎముకలకు సోకే ఈ ఇన్ఫెక్షన్ సాధారణ చిగుళ్ల వ్యాధి కంటే తీవ్రంగా ఉండి, ఎముకలను సైతం నాశనం చేస్తుంది.పరిశోధన ప్రకారం, ఇంప్లాంట్ ఉపరితలంపై బ్యాక్టీరియా ఒక పొరగా ఏర్పడుతుంది. ఇది నెమ్మదిగా లోహాన్ని దెబ్బతీసి, సూక్ష్మమైన టైటానియం కణాలను చుట్టుపక్కల కణజాలంలోకి విడుదల చేస్తుంది. బ్యాక్టీరియా విషపదార్థాలతో కూడిన ఈ కణాలు శరీరంలోని మాక్రోఫేజ్‌లు అనే రోగనిరోధక కణాల పనితీరును దెబ్బతీస్తాయి. మామూలుగా ఈ మాక్రోఫేజ్‌లు బ్యాక్టీరియాను గుర్తించి, వాటిని మింగేసి నాశనం చేస్తాయి. కానీ, టైటానియం కణాల ప్రభావానికి గురైనప్పుడు, వాటి పనితీరు మందగిస్తుంది. అవి బ్యాక్టీరియాను నాశనం చేయకపోగా, దీర్ఘకాలిక వాపునకు కారణమవుతున్నాయి. ఈ వాపు వల్ల ఇన్ఫెక్షన్ తగ్గకపోగా, ఇంప్లాంట్ చుట్టూ ఉన్న ఎముక దెబ్బతింటోంది.ఈ హానికరమైన ప్రక్రియలో ఎన్ఆర్ఎఫ్2 అనే ప్రొటీన్ ఛానెల్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. జన్యుపరంగా ఈ ప్రొటీన్ లేని ఎలుకలపై ప్రయోగాలు చేసినప్పుడు, వాటిలో వాపు తక్కువగా ఉండటంతో పాటు ఇన్ఫెక్షన్లను సమర్థంగా ఎదుర్కొన్నాయి. దీని ఆధారంగా భవిష్యత్తులో కేవలం యాంటీబయాటిక్స్‌పై కాకుండా, రోగనిరోధక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని కొత్త చికిత్సలు అభివృద్ధి చేసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.అయితే, ఈ పరిశోధన ఫలితాల ఆధారంగా డెంటల్ ఇంప్లాంట్లు సురక్షితం కాదని భావించరాదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. చాలా మందిలో ఇవి విజయవంతంగా పనిచేస్తున్నాయని గుర్తుచేశారు. ఈ సమస్యలు రాకుండా ఉండటానికి ఉత్తమ మార్గం క్రమం తప్పకుండా దంత వైద్యులను సంప్రదించడం, ప్రొఫెషనల్ క్లీనింగ్ చేయించుకోవడమేనని వారు సూచిస్తున్నారు.

పిల్లల ఊపిరితిత్తులపై పొగమంచు పంజా..

దీర్ఘకాలిక ముప్పు తప్పదంటున్న వైద్యులు!

కాలుష్యం వల్ల పిల్లల ఊపిరితిత్తుల ఎదుగుదల దెబ్బతింటుందని వైద్యుల హెచ్చరిక

ఆరోగ్యంగా కనిపించినా దీర్ఘకాలిక ప్రభావం తప్పదని స్పష్టీకరణ

పెద్దలతో పోలిస్తే పిల్లలపై కాలుష్య ప్రభావం చాలా ఎక్కువంటున్న నిపుణులు

పొగమంచు ప్రభావం సిగరెట్ తాగడంతో సమానమని నిపుణుల ఆందోళన



దేశంలో పెరుగుతున్న పొగమంచు, వాయు కాలుష్యం పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్యంగా కనిపించినప్పటికీ, కాలుష్యానికి నిరంతరం గురవడం వల్ల వారి ఊపిరితిత్తుల ఎదుగుదలపై దీర్ఘకాలిక ప్రభావం పడుతుందని, ఇది భవిష్యత్తులో తీవ్ర సమస్యలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెద్దలతో పోలిస్తే పిల్లల ఊపిరితిత్తులు సున్నితంగా ఉంటాయి. అవి యుక్తవయస్సు వచ్చే వరకు ఎదుగుతూనే ఉంటాయి. అంతేకాకుండా, పిల్లలు వారి శరీర పరిమాణంతో పోలిస్తే వేగంగా శ్వాస తీసుకుంటారు. దీనివల్ల ఎక్కువ మోతాదులో కాలుష్య కారకాలు వారి శరీరంలోకి ప్రవేశిస్తాయి. గాలిలోని పీఎం2.5 వంటి సూక్ష్మ ధూళి కణాలు ఊపిరితిత్తుల లోపలికి సులభంగా చేరి, వాపు, మంటకు కారణమవుతాయి.కాలుష్య ప్రభావం వెంటనే బయటపడకపోయినా, ఊపిరితిత్తుల ఎదుగుదల, శ్వాస సామర్థ్యంపై ప్రభావం చూపుతుందని, ఈ నష్టం యుక్తవయస్సులో కూడా కొనసాగుతుందని అంటున్నారు వైద్య నిపుణులు. తరచూ కాలుష్యానికి గురవడం వల్ల పిల్లల్లో దగ్గు, జలుబు, ఆయాసం, ఆస్తమా వంటి సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్ కూడా ఇదే విషయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తర భారతదేశంలో వాయు కాలుష్యం పిల్లల ఊపిరితిత్తుల ఎదుగుదలను కుంటుపరుస్తోందని, ఇది వారి అభ్యసన సామర్థ్యాన్ని కూడా దెబ్బతీస్తుందని అన్నారు. అధిక కాలుష్యానికి ఎక్కువ కాలం గురవడం అనేది సిగరెట్లు తాగడంతో సమానమని ఆమె పోల్చారు. ఈ నేపథ్యంలో, పిల్లల్లో దీర్ఘకాలిక దగ్గు, ఆడుకునేటప్పుడు ఆయాసం, రాత్రిపూట ఇబ్బందులు, ఆస్తమా లక్షణాలు పెరగడం వంటివి గమనిస్తే తల్లిదండ్రులు వెంటనే అప్రమత్తం కావాలని వైద్యులు సూచిస్తున్నారు.



మనకొద్దీ మోనోడైట్

బరువు తగ్గాలనుకునేవాళ్లు రకరకాల డైట్ ప్లాన్‌లు ఫాలో అవుతుంటారు. పక్షం రోజులు పని



గట్టుకొని కడుపు మాడ్చుకుంటారు. లాభం లేదనుకొని మళ్లీ వెనక్కి తగ్గుతారు. కానీ, వెయిట్ లాస్ కోసం తహతహలాడుతున్న వారికోసం ఇప్పుడు నయా ట్రెండ్ ఒకటి పరిచయమైంది. అదే మోనో డైట్. ఈ విధానంలో రోజంతా గానీ, ఒక భోజనంలో గానీ ఒకే రకమైన ఆహారం తీసుకోవడమే మోనో డైట్ సూత్రం. ఉదాహరణకు ఒక రోజు కేవలం అరటిపళ్లు మాత్రమే ఆరగించాలి. ఇంకోరోజు కేవలం గుడ్డు వెరైటీలపై ఆధారపడాలి. ఇలా చేయడం వల్ల సులువుగా బరువు తగ్గొచ్చని కొందరు చెబుతున్నారు. హాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు చాలామంది సెలెబ్రిటీలు దీన్ని ఫాలో అవుతున్నారు. ఆ స్టార్లను అభిమానించే వాళ్లు సైతం ఈ విధానానికి జై కొడుతున్నారు. ఈ పద్ధతిలో బరువు తగ్గడం సాధ్యమేనా అంటే.. భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

కీడే ఎక్కువ

మొదట్లో బరువు తగ్గినట్టు అనిపించినా, మోనోడైట్ వల్ల నష్టాలే ఎక్కువ అంటున్నారు పోషకాహార నిపుణులు. ‘ఈ డైట్ వల్ల శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలూ అందవు. ఫలితంగా దీర్ఘకాలంలో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి’ అని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, మోనోడైట్ వల్ల శరీర మెటబాలిజం మందగిస్తుంది. సరైన ప్రొటీన్లు, ఫైబర్ లేని ఆహారం వల్ల కండరాల శక్తి తగ్గుతుంది. బరువు తగ్గడం మాట అటుంచితే.. జీవక్రియలు పట్టు తప్పే ప్రమాదం ఉందంటున్నారు. పైగా, ఈ తరహా డైట్‌ను మొదట్లో ఉత్సాహంగా పాటించినా.. పోనుపోనూ బోర్ కొట్టేస్తుంది. ఇలాంటి షరతులతో కూడిన డైట్ దీర్ఘకాలం కొనసాగించడం సాధ్యం కాదంటున్నారు నిపుణులు. మొండిగా పాటించినా.. మోనోడైట్ వల్ల ప్రయోజనాల కన్నా దుష్పరిణామాలే ఎక్కువని వాళ్లు తేల్చి చెబుతున్నారు.

కొవ్వు కరగదు

కొన్ని రోజులపాటు ఈ డైట్ ఫాలో అయితే బరువు తగ్గినట్టు అనిపించవచ్చు. కానీ, ఇది ఎక్కువగా శరీరంలో నీటిని తగ్గిస్తుందే కానీ, కొవ్వును కరిగించదని నిపుణులు చెబుతున్నారు. మళ్లీ రెగ్యులర్ డైట్‌కు మళ్లినప్పుడు మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుందని అంటున్నారు. కాబట్టి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, తగినంత శారీరక శ్రమ చేస్తుంటే.. క్రమపద్ధతిలో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల, మోనోడైట్‌కు బదులుగా పోషకాలన్నీ సమతులంగా ఉండే ఆహారం తీసుకుంటేనే మేలు.

రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలు

ఇవి తరచూ తీసుకుంటే గుండె పోటు రాదు

మన శరీరంలో జీర్ణాశయం జీర్ణం చేసే ఆహారాలలో ఉండే పోషకాలను రక్తం గ్రహించి శరీర భాగాలకు చేరవేస్తుంది. అలాగే ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. రక్తం మనకు ఇంధనం లాంటిది. కానీ కొన్ని కారణాల వల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీర్ఘకాలంలో ఇలా జరిగితే గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. కనుక రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను రక్తాన్ని పలుచగా చేసే ఆహారాలను మనం తరచూ తినాలి. దీంతో రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూసుకోవచ్చు. అయితే అందుకు ఏయే ఆహారాలు ఉపయోగపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. వీటిని తినడం వల్ల రక్తనాళాలు క్లియర్ అవడమే కాక గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

చేపలు, పసుపు..

వారంలో కనీసం 2 లేదా 3 సార్లు చేపలను తింటే గుండె పోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లామేటరీ సమ్మేళనాలుగా పనిచేస్తాయి. దీని వల్ల రక్తనాళాలు వాపులకు గురికాకుండా ఉంటాయి. దీంతో రక్తం పలుచబడుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. అలాగే పసుపును తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ప్లేట్‌లెట్ సమ్మేళనంగా పనిచేస్తుంది. దీని వల్ల రక్తం పలుచగా మారుతుంది. నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీని వల్ల గుండె పోటు నివారించబడుతుంది.

బెర్రీలు, డార్క్ చాకొలెట్లు..



బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బ్లూబెర్రీలు, చెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు ఈ కోవకు చెందుతాయి. వీటిల్లో ఉండే యాంటీ ప్లేట్‌లెట్ లక్షణాలు రక్తాన్ని పలుచగా చేసి రక్తం గడ్డకట్టకుండా చూస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించబడుతుంది. అలాగే డార్క్ చాకొలెట్‌లను తింటున్నా ఫలితం ఉంటుంది. డార్క్ చాకొలెట్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే రక్తం పలుచగా మారుతుంది. రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టకుండా ఉంటుంది. డార్క్ చాకొలెట్లను తింటే గుండె పోటు రాకుండా నివారించవచ్చు. అదేవిధంగా ఆలివ్ ఆయిల్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇందులో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తాన్ని పలుచగా చేసి రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు ఆహారాలను తీసుకోవడం వల్ల గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

సెంటుతో చేటు



ఇంటి నుంచి బయటికి అడుగెయ్యాలంటే.. ఒంటికి సెంటు కొట్టాల్సిందే. చెమట వాసన రావొద్దన్నా, శరీరం సువాసనలు వెదజల్లాలన్నా.. బాడీ మొత్తం ‘బాడీ స్ప్రే’ చేసుకోవాల్సిందే! శరీరమే కాదు.. గది కూడా కమ్మటి వాసనలతో నిండిపోవాలని రూమ్ స్ప్రేలూ వాడేస్తున్నారు. ఈ సువాసనలు మనసుకు హాయినిస్తాయి. కానీ, ఆరోగ్యానికి చేటు తెస్తాయి. ఇప్పుడొస్తున్న అనేక రకాల పర్‌ఫ్యూమ్స్, రూమ్ ఫ్రెషనర్ల తయారీలో ప్రమాదకర రసాయనాలను వాడుతున్నారు. విభిన్నమైన సువాసనల కోసం, అవి ఎక్కువ సమయంపాటు తాజాగా ఉండటం కోసం.. బెంజీన్, ట్యుస్టెరిన్, ఫార్మాల్డిహైడ్, థాలేట్స్, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ లాంటివి విరివిగా కలిపేస్తున్నారు. ఈ రసాయన సమ్మేళనాలు శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కొన్ని చర్మానికి హాని చేస్తే.. మరికొన్ని క్యాన్సర్‌కు దారితీస్తాయి.

బెంజీన్: బాడీ స్ప్రే సువాసనలు ఎక్కువ సమయంపాటు శరీరంపై ఉండేందుకు ‘బెంజీన్’ అనే రసాయనాన్ని వాడతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే బెంజీన్‌ను ‘కార్సినోజెన్’గా ప్రకటించింది. అంటే.. దీనిని దీర్ఘకాలంపాటు వాడితే క్యాన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.

ట్రైరిన్: ఇది ఓ క్యాన్సర్ కారకం. శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చికాకును కూడా కలిగిస్తుంది.

థాలేట్స్: సువాసనలు ఎక్కువసేపు ఉండేందుకు ఎయిర్ ఫ్రెషనర్లలో వీటిని వాడుతుంటారు. ఇవి మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను ప్రేరేపిస్తాయి. ఫలితంగా.. సంతాన సమస్యలు పెరుగుతాయి. పిండాల ఎదుగుదలపైనా ప్రభావం చూపుతాయి.

ఎసిటాల్డిహైడ్: ఇది నాడీవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలంలో క్యాన్సర్‌కు దారితీస్తుంది. వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్: వీటిని ఎక్కువగా రూమ్ ఫ్రెషనర్ల తయారీలో వాడుతారు. ఇవి శ్వాసకోశ సమస్యలతోపాటు కళ్లు, ముక్కు, గొంతు భాగాల్లో చికాకు కలిగిస్తాయి.

స్టాక్ మార్కెట్ టుడే.. గిఫ్ట్ నిఫ్టీ, నాస్డాక్, నిక్కీ జోరు

ఈ అంశాలపై ఇన్వెస్టర్లు ఓ లుక్కేసుకోండి..



ప్రపంచ ఈక్విటీ విపణుల్లో ఆశావాద వాతావరణం నెలకొన్నప్పటికీ.. నిరంతరం అగ్రస్థానంలో కొనసాగుతున్న అంతర్జాతీయ ముడి చమురు ధరలు దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను ఒత్తిడిలోకి నెడుతున్నాయి. గిఫ్ట్ నిఫ్టీ సూచీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో గత ముగింపుతో పోలిస్తే దాదాపు 85 పాయింట్ల డిస్కౌంట్‌తో 22,682 స్థాయి వద్ద ట్రేడవుతూ.. భారతీయ బెంచ్‌మార్క్ సూచీలైన నిఫ్టీ 50, సెన్సెక్స్‌లకు ప్రతికూల లేదా మందకొడి ఆరంభాన్ని సూచిస్తోంది. గత ట్రేడింగ్ సెషన్‌లో, నిఫ్టీ, సెన్సెక్స్‌లు ఇంట్రాడే కనిష్టాల నుండి ఊహించని రీతిలో రికవరీ సాధించిన సంగతి తెలిసిందే. విపణి ఆఖరి గంటల్లో వాల్యూ బయింగ్ పుంజుకోవడంతో సెన్సెక్స్ 482.92 పాయింట్లు (0.66%) పెరిగి 73,606.75 వద్ద, నిఫ్టీ 153.20 పాయింట్లు (0.68%) లాభపడి 22,753.20 వద్ద ముగిశాయి. అయితే ఈ రికవరీ లోహాలు ఫార్మా, హెల్త్‌కేర్ విభాగాలలోని ఎంపిక చేసిన కొనుగోళ్లకు పరిమితమైందని పీఎల్ క్యాపిటల్ ప్రతినిధి విక్రమ్ కసాట్ పేర్కొన్నారు.లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్.. అయినా ఇన్వెస్టర్ల గుండెల్లో రైళ్లు.. కార్పొరేట్ క్యూ-2 ఫలితాలు, మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయ పరిణామాలు, ముందస్తు ఫెడ్ నిర్ణయాలే రాబోయే రోజుల్లో మార్కెట్ స్థిరత్వాన్ని నిర్ణయిస్తాయని ఆయన అంచనా వేశారు. భారత స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేయనున్న 5 కీలక రంగాలు/అంశాలు: 1. ఆసియా మార్కెట్ల ఆశావాదం: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దిగ్గజం 'ఆంత్రోపిక్' ప్రతిష్టాత్మక ఐపీఓ ఫైలింగ్ జరపడంతో టెక్ విభాగంలో కొత్త ఉత్తేజం నెలకొంది. దీని ప్రభావంతో ఆసియా మార్కెట్లు లాభాల్లో పయనిస్తున్నాయి. జపాన్ నిక్కీ 225 సూచీ 2.02 శాతం, టోపిక్స్ 0.68 శాతం లాభపడగా, దక్షిణ కొరియా కోస్పి ఏకంగా 3.92 శాతం, కోస్డాక్ 4.31 శాతం మేర జంప్ చేశాయి. హాంగ్‌కాంగ్ హాంగ్ సెంగ్ ఫ్యూచర్స్ కూడా సానుకూల ఆరంభాన్ని ఇచ్చాయి. 2. వాల్ స్ట్రీట్ ర్యాలీ: ఆంత్రోపిక్ ఐపీఓ దాఖలు ప్రకటనతో అమెరికా స్టాక్ మార్కెట్లలో ఏఐ-సంబంధిత టెక్ షేర్లు బలంగా పుంజుకున్నాయి. రాత్రిపూట సెషన్‌లో డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 146.42 పాయింట్లు (0.28%) పెరిగి 52,361.58 వద్ద ముగియగా, ఎస్‌డిపి 500 సూచీ 0.70 శాతం పెరిగి 7,676.77 వద్ద, నాస్‌డాక్ కాంపోజిట్ 0.83 శాతం వృద్ధి చెంది 26,169.38 వద్ద స్థిరపడ్డాయి. స్టాక్ మార్కెట్ టుడే.. నష్టాలతో ప్రారంభమైన షేర్ మార్కెట్.. 11 గంటల తర్వాత అనూహ్య మలుపు.. 3. డిఫెన్స్ ఆక్విజిషన్ కౌన్సిల్ భారీ ఆమోదాలు: భారత రక్షణ రంగానికి సంబంధించి ప్రభుత్వం రూ. 2.12 లక్షల కోట్ల (2,12,000 కోట్లు) విలువైన మూలధన సేకరణ ప్రతిపాదనలకు 'అంగీకార అవసరత' మంజూరు చేసింది. లైట్ మల్టీ-రోల్ హెలికాప్టర్లు, సుదూర ప్రాంతాలకు చేరుకోగల 'కామికాజే' డ్రోన్లు, రాడార్లు మరియు వాయు రక్షణ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని డిఏసి ఆమోదం తెలపడం, ఇందులో 82 శాతం ప్రాజెక్టులను దేశీయ రక్షణ ఉత్పత్తుల నుండి సేకరించనుండటంతో ఈ రోజు డిఫెన్స్ స్టాక్స్ పై గమనార్హమైన ప్రభావం ఉండనుంది. 4. ముడి చమురు ఆందోళనలు: అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 0.64 శాతం తగ్గి బ్యారెల్‌కు $115.07 వద్ద, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 0.52 శాతం తగ్గి $101.23 వద్ద ట్రేడవుతున్నప్పటికీ, అవి గత ఆరు నెలల గరిష్ట స్థాయిల వద్దే కొనసాగుతుండటం భారత దిగుమతుల బిల్లుపై ఒత్తిడి తెస్తోంది. 5. పనిడి స్థిరత్వం ఫెడ్ భేటీ: బుధవారం ప్రకటన వెలువడనున్న యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయానికి ముందు పనిడి, వెండి ధరలు స్థిరీకరణను ప్రదర్శిస్తున్నాయి. స్పాట్ గోల్డ్ 0.2 శాతం తగ్గి ఔన్సుకు $4,007.66 వద్ద నిలకడగా ఉండగా, వెండి ధర 0.1 శాతం తగ్గి $53.90 వద్ద ట్రేడవుతోంది.

ఏఐ దెబ్బ.. మైక్రోసాఫ్ట్‌లో 60 వేల మందికి బైఅవుట్ ఆఫర్

ఉద్యోగులకు ఎంత డబ్బు వస్తుందంటే..



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానం కోసం సేకరిస్తున్న మౌలిక సదుపాయాలు, కంప్యూటింగ్ నిధుల వ్యయం మైక్రోసాఫ్ట్ వంటి గ్లోబల్ టెక్ దిగ్గజాలపై తీవ్ర ఒత్తిడిని పెంచుతోంది. రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్న ఏఐ వ్యయాలను సమర్థవంతంగా నియంత్రించుకోవడం, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో భాగంగా మైక్రోసాఫ్ట్ తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లోని సుమారు 60 వేల మంది ఉద్యోగులకు స్వచ్ఛంద నిష్క్రమణ లేదా ఎగ్జిట్ ప్యాకేజీలను ప్రకటించింది.అమెరికా, కెనడా, భారతదేశం, యూకేలలో పనిచేస్తున్న, కంపెనీ అంతర్గత అనుభవ వర్గీకరణలో 'లెవెల్ 70' (సాధారణంగా 70 - వైస్ ప్రెసిడెంట్ స్థాయి వరకు), అంతకంటే దిగువ స్థాయిలో ఉన్న అర్హులైన ఉద్యోగులకు ఈ ఆఫర్ వర్తిస్తుందని సమాచారం. మైక్రోసాఫ్ట్ మొత్తం 2.23 లక్షల మంది ఉద్యోగుల గ్లోబల్ కేడర్‌లో ఈ పథకానికి అర్హులైన వారు దాదాపు 27 శాతానికి సమానం. అయితే ఇది నిర్బంధ తొలగింపు కాదని.. అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ఇవ్వబడిన స్వచ్ఛంద ఆఫర్ అని కంపెనీ స్పష్టం చేసింది. ఈ పథకం ద్వారా ఎంతమంది ఉద్యోగులను తగ్గించాలనే దానిపై ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదు. సాక్షి ప్రతినిధి, బెంగళూరు: ఐటీ కంపెనీలకు సీఎం డీకే శివకుమార్ వార్నింగ్.. కన్నడిగులకు జాబ్ ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక.. ఓపెన్‌ఏఐ ఆంత్రోపిక్ సహా ఇతర అంతర్జాతీయ ప్లాట్‌ఫారమ్‌లకు భారీ క్లౌడ్ మౌలిక వసతులను అందిస్తున్న మైక్రోసాఫ్ట్, తన ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యం, డేటా సెంటర్ల విస్తరణ కోసం రూ. వందల బిలియన్ల మూలధన వ్యయాన్ని ప్రకటిస్తోంది. 2026 క్యాలెండర్ ఇయర్ నాటికి కంపెనీ ఏఐ క్యాపెక్స్ సుమారు $175 బిలియన్లకు చేరవచ్చని అంచనా. ఒకవైపు పెరిగిన మౌలిక సదుపాయాల వ్యయం వల్ల రెండవ త్రైమాసికంలో మైక్రోసాఫ్ట్ ఉనిత నగదు ప్రవాహం 23 శాతం తగ్గి $19.64 బిలియన్లకు పరిమితమవ్వగా.. ఆల్ఫాబెట్, అమెజాన్ వంటి ప్రత్యర్థి క్లౌడ్ దిగ్గజాలు ప్రతికూల నగదు ప్రవాహాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో వ్యయ నియంత్రణే లక్ష్యంగా మైక్రోసాఫ్ట్ ఈ నిర్ణయం తీసుకుంది. కంపెనీ చీఫ్ పీపుల్ ఆఫీసర్ అమీ కోల్‌మన్ పేర్కొన్న వివరాల ప్రకారం.. ఈ ఆఫర్ ఉద్యోగులకు తమ భవిష్యత్తు కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడానికి ఒక కొత్త అవకాశాన్ని అందిస్తుంది. ఈ ఆఫర్‌ను స్వీకరించాలా వద్దా అని నిర్ణయించుకోవడానికి అర్హులైన ఉద్యోగులకు డిసెంబర్ ప్రారంభం వరకు గడువు ఇవ్వగా.. దీనిని ఆమోదించిన ఉద్యోగులు డిసెంబర్ 31, 2026 కల్లా కంపెనీని వీడాల్సి ఉంటుంది. అయితే సెక్యూరిటీ, కమర్షియల్ సేల్స్, మార్కెటింగ్, ప్రాధాన్యత కలిగిన ప్రధాన ఇంజనీరింగ్ విభాగాలను ఈ పథకం పరిధి నుండి మినహాయించారు. కంపెనీ కొత్త ఏఐ టూల్స్‌ను ప్రోగ్రామింగ్, సప్లై చైన్, ఇతర అంతర్గత విభాగాల్లో ప్రవేశపెట్టి ఉత్పాదకతను పెంచుతున్నప్పటికీ, భారీ మూలధన పెట్టుబడుల భారం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకు మైక్రోసాఫ్ట్ చర్యలు వేగవంతం చేసింది. బుధవారం మార్కెట్ ముగిసిన తర్వాత మైక్రోసాఫ్ట్ తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను వెల్లడించనున్న తరుణంలో ఇన్వెస్టర్లు ఈ ఆఫర్ వివరాలను, ఏఐ రాబడి ఆధారిత వ్యయ నియంత్రణ వ్యూహాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. మోజిల్లా నివేదికతో కుప్పకూలిన టాప్ ఐటీ కంపెనీ షేర్లు.. భారీ నష్టాలతో భోరుమంటున్న ఇన్వెస్టర్లు.. సెవెరెన్స్ ప్యాకేజీ: ఉద్యోగులకు ఎంత వస్తుంది తాజా నివేదికల ప్రకారం, మైక్రోసాఫ్ట్ కొత్త ద్వారా అమెరికా, భారత్, యూకే, కెనడాలోని ఎంపిక చేసిన విభాగాల్లో సుమారు 60,000 మంది ఉద్యోగులు అర్హత పొందవచ్చు. ఇది తప్పనిసరి లేఆఫ్ కాదు.. అర్హులైన ఉద్యోగులు స్వచ్ఛందంగా కంపెనీని వీడేందుకు ఇచ్చిన అవకాశం. ప్యాకేజీ: ఉద్యోగి హోదా, సర్వీస్ కాలం, పనిచేసే దేశం ఆధారంగా పరిహారం మారుతుంది. భారత్‌లో: నివేదికల ప్రకారం, పూర్తి చేసిన ప్రతి ఏడాది సర్వీస్‌కు ఒక నెల బేసిక్ జీతానికి సమానమైన పరిహారం ఉండవచ్చు. ఆరోగ్య బీమా, కెరీర్ ట్రాన్సిషన్ సేవలు కూడా ప్యాకేజీలో భాగంగా ఉండవచ్చని సమాచారం. అమెరికాలో: గతంలో అమలు చేసిన సాధారణ సెవెరెన్స్ విధానం ప్రకారం.. ఉద్యోగి స్థాయి, సర్వీస్ కాలాన్ని బట్టి చెల్లింపులు మారుతాయి. కొన్ని స్థాయిల్లో గరిష్ఠంగా 39 వారాల బేసిక్ జీతం వరకు ఉండవచ్చు. ఎవరు అర్హులు ఎంపిక చేసిన విభాగాల్లో సాధారణ 70 లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉన్న ఉద్యోగులు. అన్ని విభాగాల ఉద్యోగులకూ ఈ ఆఫర్ వర్తించదు. గడువు: అర్హులైన ఉద్యోగులు డిసెంబర్ ప్రారంభంలోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా.. కంపెనీని వీడే ప్రక్రియ 2026 డిసెంబర్ చివరికి పూర్తయ్యేలా ప్రణాళిక ఉంది. ముఖ్యమైన గమనిక: భారత ఉద్యోగులకు వర్తించే ఖచ్చితమైన ప్యాకేజీ, అర్హతలు వ్యక్తిగతంగా పంపే ఆఫర్ ఇమెయిల్‌పై ఆధారపడతాయి. కాబట్టి ఒకే పరిహార మొత్తాన్ని ఉద్యోగులందరికీ వర్తిస్తుందని చెప్పకూడదు. వీఱఎతీశీంశీట్ అధికారిక ప్రకటనలోనూ ప్రతి ఉద్యోగి, ప్రతి విభాగానికి ఒకే విధానం ఉండదని పేర్కొంది.

45 పైసలతో రూ.10 లక్షల బీమా.. కౌంటర్‌లో టికెట్ కొన్నా బీమా వర్తిస్తుంది..!



భారత రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైళ్లో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడికి బీమా కల్పించేందుకు నిర్ణయించింది. కౌంటర్లలో జారీ చేసిన టిక్కెట్లకు కూడా ప్రయాణ బీమా కవరేజీని విస్తరించాలన్న సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా, ప్లాట్‌ఫారమ్‌ల వద్ద రిజర్వ్ టిక్కెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు భారతీయ రైల్వే ఐచ్ఛిక ప్రయాణ బీమా సౌకర్యాన్ని విస్తరించింది. అక్టోబర్ 27, 2026 నుంచి రైలు ప్రయాణికులు రైల్వే రిజర్వేషన్ కౌంటర్లలో కొనుగోలు చేసిన టిక్కెట్లకు ప్రయాణ బీమాను పొందగలరు. ఇంతకుముందు ఈ సౌకర్యం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న రిజర్వ్ టిక్కెట్లకు మాత్రమే అందుబాటులో ఉండేది. అక్టోబర్ 6, 2026న, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం కౌంటర్లలో బుక్ చేసుకున్న రైలు టిక్కెట్లకు కూడా ప్రయాణ బీమా కవరేజీని విస్తరించాలని భారతీయ రైల్వేను ఆదేశించింది. అక్టోబర్ 27, 2026 నుంచి కౌంటర్లలో కొనుగోలు చేసిన టిక్కెట్లపై ప్రయాణ బీమా ఐచ్ఛికాన్ని అమలు చేయాలని అన్ని జోనల్ రైల్వేలను ఆదేశించారు. దీనిని అమలు చేసే బాధ్యతను సుప్రీంకోర్టు నేరుగా రైల్వే బోర్డుకు అప్పగించింది. రైలు టిక్కెట్లను ఐఆర్‌సిటిసి ద్వారా బుక్ చేసుకుంటారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం, ఐఆర్‌సిటిసిలో ఆన్‌లైన్ బుకింగ్ సమయంలో భారత పౌరులకు, కన్ఫర్మ్, పార్టీ కన్ఫర్మ్, మరియు ఆర్ఏసి టిక్కెట్లకు మాత్రమే బీమా సౌకర్యం అందించబడుతుంది. బంగారం ధర రూ. 2 లక్షలకు.. సిల్వర్ రూ. 4 లక్షలకు వెళ్లడం ఖాయం.. బులియన్ నిపుణులు తాజా అంచనాలివిగో.. మంగళవారం నుంచి రైలు ప్రయాణికులు 45 పైసల (పన్నులతో సహా) భీమాను కొనుగోలు చేయగలరు. ఈ పథకం అన్ని తరగతులలోని కన్ఫర్మ్, పాక్షికంగా కన్ఫర్మ్, ఆర్ఏసీ టిక్కెట్లకు వర్తిస్తుంది. ముఖ్యంగా రిజర్వేషన్ లేని జనరల్ టిక్కెట్లు లేదా సబర్బన్ రైళ్లు ఈ ఐచ్ఛిక పథకం పరిధిలోకి రావు. మృతునికి/కుటుంబానికి లేదా మృతుని చట్టపరమైన వారసులకు ఇవ్వబడే బీమా మొత్తం ఎలా ఉంటుందంటే. రైలు ప్రమాదాలు లేదా అవాంఛనీయ సంఘటనల సందర్భంలో రైలు ప్రయాణికులు ప్రయాణ బీమా, అంటే అదనపు ఆర్థిక రక్షణను పొందగలరు. ఈ భీమా మరణం, శాశ్వత సంపూర్ణ వైకల్యం, పాక్షిక వైకల్యం, గాయం కారణంగా ఆసుపత్రి ఖర్చులు, మృతదేహ రవాణాను కవర్ చేస్తుంది. మరణం లేదా శాశ్వత సంపూర్ణ వైకల్యం సంభవించిన సందర్భంలో రూ. 10 లక్షల వరకు బీమా కవరేజీ అందించబడుతుంది. బీమా చేయబడిన రైలు ప్రయాణికుడికి శాశ్వత పాక్షిక వైకల్యం సంభవిస్తే రూ. 7.5 లక్షల వరకు చెల్లిస్తారు. గాయం, ఆసుపత్రి చికిత్స విషయంలో చికిత్స కోసం రూ. 2 లక్షల వరకు చెల్లిస్తారు. మృతదేహ రవాణాకు రూ. 10,000. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద ప్రయాణ బీమా పొందడానికి, ప్రయాణికులు తమ మొబైల్ నంబర్‌ను అందించాల్సి ఉంటుంది. ప్రయాణికులు ప్రీమియంను డిజిటల్ పద్ధతిలో చెల్లించడానికి అనుమతి ఉంది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ & టూరిజం కార్పొరేషన్ అధికారిక వెబ్‌సైట్ పోర్టల్ ద్వారా ఇ-టికెట్ బుక్ చేసుకునే కన్ఫర్మ్/వూజ రైల్వే ప్రయాణికుల కోసం, సెప్టెంబర్ 1, 2026 నుండి ఒక్కో ప్రయాణికుడికి రూ. 0.92 ప్రీమియంతో ఒక ఐచ్ఛిక ప్రయాణ బీమా పథకం ప్రారంభించింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

బెంగళూరు ఐటీ కంపెనీలకు సీఎం డీకే శివకుమార్ వార్నింగ్

కన్నడిగులకు జాబ్ ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక



కర్ణాటకలో కన్నడిగులే సార్వభౌములు అని స్పష్టం చేస్తూ, ఐటీ తదితర ప్రైవేట్ కంపెనీలు కన్నడిగులను ఉద్దేశపూర్వకంగా నియామకాల నుంచి దూరంగా ఉంచినట్లు ఆధారాలు లభిస్తే ఆయా సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. బెంగళూరులోని కొన్ని ఐటీ కంపెనీలు నియామక ప్రక్రియలో భాష ఆధారిత వివక్ష చూపుతున్నాయని ఆరోపిస్తూ.. ఒక స్థానిక యువతి మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతో ఈ వివాదం చెలరేగింది.ఈ అంశంపై డీకే శివకుమార్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఏదైనా ప్రైవేట్ సంస్థ కన్నడిగులను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టినట్లు తేలితే ప్రభుత్వం ఊరుకోదు. ఏ కారణం చేతనైనా కన్నడిగుల హక్కులు, గౌరవం, ఉపాధి అవకాశాలను నిర్లక్ష్యం చేయడానికి ప్రభుత్వం అనుమతించదు. ప్రపంచం బెంగళూరును భారతదేశ టెక్నాలజీ రాజధానిగా గుర్తించడానికి కన్నడిగుల ప్రతిభ, నైపుణ్యాలే కారణం. కన్నడిగుల ప్రయోజనాలు, ఆందోళనలకు రక్షణగా ఉండేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఆఫీస్ నుంచి ఫ్యాక్టరీల వరకు..దెబ్బకు లక్షల ఉద్యోగాలు గాలిలో కలిసిపోతాయని బిల్ గేట్స్ వార్నింగ్.. వైరల్ అయిన సదరు వీడియోలో.. కన్నడను మాతృభాషగా పేర్కొంటున్న అభ్యర్థులను కొన్ని కంపెనీలు షార్ట్‌లిస్టింగ్ లేదా ఇంటర్వ్యూ దశలోనే తొలగిస్తున్నాయని సదరు మహిళ ఆరోపించింది. బెంగళూరులోని స్థానిక కళాశాలల్లో క్యాంపస్ ఇంటర్వ్యూలు కూడా నిర్వహించడం లేదని.. స్థానికులకు బదులుగా తెలుగు, తమిళం మాట్లాడే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల యువతను తక్కువ వేతనాలకు నియమించుకుంటున్నారని పేర్కొంది. ఈ వీడియో ఆరోపణలు స్వతంత్రంగా ధృవీకరించబడనప్పటికీ.. కన్నడ కార్యకర్తల మద్దతుతో బెంగళూరు వ్యాప్తంగా భాషా సెంటిమెంట్‌ను, పాత మనోవేదనలను మళ్లీ రాజేసింది. ప్రముఖ కన్నడ కార్యకర్త రూపేష్ రాజన్న ఈ వీడియోను షేర్ చేస్తూ.. ప్రైవేట్ సంస్థల్లో ఈ తరహా వివక్ష చాలా కాలంగా జరుగుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. గతం (2024) లో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ రంగానికి స్థానిక రిజర్వేషన్లు కల్పించే బిల్లును ముసాయిదా చేసినప్పటికీ.. పారిశ్రామిక రంగానికి చెందిన విమర్శలు,వ్యతిరేకత కారణంగా దానిని నిలిపివేశారు.

వెల్లింగ్టన్ కోటను బద్దలుకొట్టేనా.. నేడు భారత్-కివీస్ పోరు

నేడు వెల్లింగ్టన్‌లో భారత్, న్యూజిలాండ్ మధ్య మూడో టీ20

ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉన్న టీమిండియా

ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలన్నదే భారత్ లక్ష్యం

ఆందోళన కలిగిస్తున్న భువనేశ్వర్ ఫామ్.. కివీస్‌ను వేధిస్తున్న గాయాలు



న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే కైవసం చేసుకోవాలని టీమిండియా పట్టుదలగా ఉంది. ఇరు జట్ల మధ్య వెల్లింగ్టన్‌లో ఈరోజు (మంగళవారం) మూడో టీ20 జరగనుంది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన తొలి రెండు మ్యాచ్‌లలో ఘన విజయాలు సాధించిన భారత్, ప్రస్తుతం 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని జట్టు ఉవ్విళ్లూరుతోంది.భారత జట్టు బ్యాటింగ్ పరంగా పటిష్టంగా కనిపిస్తున్నా, బౌలింగ్ విభాగం ఆందోళన కలిగిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌లలో 226, 181 పరుగుల భారీ లక్ష్యాలను ఛేదించడంలో బ్యాటర్లు సఫలమయ్యారు. అయితే, దాదాపు నాలుగేళ్ల తర్వాత టీ20 జట్టులోకి వచ్చిన సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. రెండు మ్యాచ్‌లలో కలిపి 8 ఓవర్లు వేసి 99 పరుగులు సమర్పించుకున్నాడు. కేవలం ఒకే వికెట్ తీసి, 12.37 ఎకానమీతో పరుగులు ధారాళంగా ఇచ్చేశాడు. ఈ మ్యాచ్‌లోనైనా అతను తిరిగి లయను అందుకుంటాడని జట్టు యాజమాన్యం ఆశిస్తోంది. మరోవైపు, ఇషాన్ కిషన్ గాయం కారణంగా దూరం కావడంతో, యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి నంబర్ 3 స్థానంలో మరో అవకాశం లభించింది. గత మ్యాచ్‌లో 8 బంతుల్లో 4 పరుగులే చేసి నిరాశపరిచిన అతడు, ఈసారి మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తున్నాడు.మరోవైపు, ఆతిథ్య న్యూజిలాండ్ జట్టును గాయాల సమస్యలు వెంటాడుతున్నాయి. స్టార్ పేసర్ మ్యాట్ హెన్రీ సిరీస్ మొత్తానికి దూరం కాగా, మరో కీలక బౌలర్ లాకీ ఫెర్గూసన్ ఈ మ్యాచ్‌కు అందుబాటులో లేడు. వారి స్థానంలో కైల్ జెమీసన్, మ్యాట్ ఫిషర్ వంటి ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నారు. కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఆల్‌రౌండ్ ప్రదర్శన, గ్లెన్ ఫిలిప్స్ వంటి ఫామ్‌లో ఉన్న బ్యాటర్లపైనే కివీస్ ఆశలు పెట్టుకుంది.వెల్లింగ్టన్ పిచ్ గణాంకాలు చూస్తే, 2016 నుంచి ఇక్కడ జరిగిన టీ20 మ్యాచ్‌లలో సగటు స్కోరు 165గా ఉంది. ఇక్కడ జరిగిన 18 మ్యాచ్‌లలో 10 సార్లు ఛేజింగ్ చేసిన జట్టే విజయం సాధించింది. మ్యాచ్ సమయంలో గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నా, వర్షం పడే సూచనలు లేవని వాతావరణ శాఖ తెలిపింది. టీ20లలో ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు జరిగిన పోరులో భారత్ 21-11 ఆధిక్యంలో ఉంది. అయితే, వెల్లింగ్టన్‌లో మాత్రం న్యూజిలాండ్ 2-1తో ముందంజలో ఉంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుండగా, సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.

ధోని సూపర్ పవర్ అదే.. అతడి నుంచి అది నేర్చుకోవాలి: డుప్లెసిస్



టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని నాయకత్వ పటిమపై దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆటను సహజసిద్ధంగా అంచనా వేయగలగడం, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉండటమే ధోని అసలైన "సూపర్ పవర్" అని అభివర్ణించాడు. తన కెప్టెన్సీలో కూడా ధోని నుంచి ఈ లక్షణాన్ని అలవర్చుకోవాలనుకుంటున్నట్లు డుప్లెసిస్ తెలిపారు.ఇటీవల 'ప్రఖర్ గుప్తా పాడ్‌కాస్ట్'లో మాట్లాడిన డుప్లెసిస్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) తరఫున ధోని కెప్టెన్సీలో ఆడిన రోజులను గుర్తుచేసుకున్నాడు. తాను తొమ్మిది సీజన్ల పాటు సీఎస్‌కేలో ఉన్నానని, అందులో మూడుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నానని చెప్పాడు."ధోనికి మైదానంలో ఆటపై అద్భుతమైన అవగాహన ఉంది. మ్యాచ్‌కు ముందు ఎక్కువగా ప్రణాళికలు వేసుకోవడానికి ఇష్టపడడు. మ్యాచ్ సమయంలో తన సహజ జ్ఞానంతోనే నిర్ణయాలు తీసుకుంటాడు. అదే అతని సూపర్ పవర్. ఆటను, ఆటగాళ్లను అర్థం చేసుకుంటూనే చాలా ప్రశాంతంగా ఉంటాడు. ఆ ప్రశాంతతను, ఆటను చదివే నైపుణ్యాన్ని అతని నుంచి స్వీకరించి నా కెప్టెన్సీలో అమలు చేయాలనుకుంటున్నాను" అని డుప్లెసిస్ వివరించాడు.చెన్నైతో సుదీర్ఘ అనుబంధం తర్వాత ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)కు డుప్లెసిస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ధోని నాయకత్వంలో నేర్చుకున్న పాఠాలు తన కెప్టెన్సీకి ఎంతో ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నాడు.

సీఎస్‌కేలో భారీ ప్రక్షాళన.. కొత్త హెడ్ కోచ్‌గా జహీర్ ఖాన్, పలువురిపై వేటు!



ఐపీఎల్ 2027 సీజన్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ఫ్రాంచైజీ తమ కోచింగ్ విభాగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్‌ను కొత్త హెడ్ కోచ్‌గా నియమించిన యాజమాన్యం, పలువురు కీలక సిబ్బందిని విధుల నుంచి తప్పించింది.జట్టు స్ట్రెంత్, కండిషనింగ్ కోచ్ గ్రెగ్ కింగ్‌ను కూడా తొలగిస్తున్నట్లు సోమవారం సీఎస్‌కే యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. జట్

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
బుధవారం 28 - 10 - 2026



రోమియో జూలియట్' మూవీ రొమాంటిక్ యాక్షన్ పోస్టర్

హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న 'రోమియో జూలియట్' సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. భార్గవ్ మాచర్ల రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ సమర్పిస్తుండగా, సమరస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సుంటీప్ ఎస్, వెంకటేశ్వరరావు చల్లగుళ్ల నిర్మిస్తున్నారు.

దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 'రోమియో' జూలియట్' నవంబర్ 13న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ రొమాన్స్, యాక్షన్ అంశాల కలయికతో ఆకట్టుకుంటోంది.పోస్టర్‌లో హర్షిత్ సన్‌గ్లాసెస్ ధరించి, చేతిలో గన్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. విశాఖ ధిమాన్ ఎరుపు రంగు దుస్తుల్లో అందంగా కనిపిస్తున్నారు. చుట్టూ ముళ్ల తీగలు, ఎర్ర గులాబీలు, గాలిలో ఎగురుతున్న పూలరేకులు కనిపిస్తున్నాయి. బుల్లెట్ల పోస్టర్‌కు యాక్షన్ ఫీల్‌ను తీసుకొస్తే, గులాబీలు, ఎరుపు రంగు రొమాంటిక్ కోణాన్ని హైలైట్ చేస్తున్నాయి.

ఇప్పటికే రిలీజ్ అయిన ఈ సినిమా 'స్టోరీ రివీల్' గ్లింప్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ట్యూబ్‌లైట్స్, క్యాజువల్ రిలేషన్‌షిప్స్, బ్రేకప్స్, యువ జంటల మధ్య మారుతున్న సంబంధాలను 'రోమియో' జూలియట్' ప్రజెంట్ చేయనుంది. నేటి యువత ఈ ప్రేమ సంబంధాల్లో ఎదుర్కొంటున్న అనుభవాలు, ఆలోచనలకు అద్దం పట్టే కథతో జెన్-జెడ్ ప్రేక్షకులని అలరించేలా వుంటుంది.

ఈ సినిమాలో నైనా సర్వర్, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాగతి కథను అందించగా, గోపీసుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్ . కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొసుగోటి, ప్రతీర్ ఉప్పలపాటి ప్రొడక్షన్ డిజైనర్స్.

నటీనటులు: హర్షిత్, విశాఖ ధిమాన్, వైనా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్



రియాలిటీ' మూవీ నుంచి వీడియో సాంగ్ 'భజ గోవిందం' రిలీజ్

ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం తన ప్రతిష్టాత్మక చిత్రం 'రియాలిటీ'తో నిత్యజీవితంలోని సహజమైన భావోద్వేగాలను, మన చుట్టూ ఉండే చిన్న చిన్న ఆనందాలను అందంగా ప్రజెంట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. 'క', 'కె-ర్యాంప్' చిత్రాల విజయాలతో జోరుమీదున్న ఆయన, ఈ సినిమాకు హీరోగా నటించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే అందించి దర్శకత్వం కూడా వహిస్తున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ వాగంటి నిర్మిస్తుండగా, సురేష్ యర్రా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ తాజాగా ఈ సినిమా సంగీత ప్రయాణాన్ని ప్రారంభిస్తూ తొలి పాట 'భజ గోవిందం' ఫుల్ వీడియోను విడుదల చేశారు. గతంలో విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించగా, ఈ పాట సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. 'రియాలిటీ' జీవితానికి అంతమిలా నిలిచే ఈ పాట, జీవితంలోని చిన్న చిన్న విషయాల్లోనే ఆనందాన్ని వెతుక్కోవాలనే సినిమా ప్రధాన సందేశాన్ని అందంగా ఆవిష్కరిస్తోంది. వీడియో సినిమాలోని ప్రశాంతమైన, భక్తిభావంతో కూడిన మెలోడీని స్ఫురపరిచారు. సనారే అందించిన అర్థవంతమైన సాహిత్యం మన దగ్గర ఉన్నదానితో సంతృప్తిగా ఉండటం, మనసు చేసే పనిని ప్రేమించడం, స్వయంగా ఎదగడం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. జీవితంలోని బాధ్యతల మధ్య మన కోసం మనం కొంత సమయాన్ని కేటాయించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఈ పాట గుర్తుచేస్తోంది. మైథోడ్ మిలియన్లన్ని చాయిస్ పాటను అద్భుతంగా, ఆహ్లాదకరమైన అనుభూతిని అందించింది. సంగీతానికి తగ్గట్టుగా రూపొందించిన విజువల్స్‌లో పల్లెటూరి జీవితంలోని అందం కనిపిస్తుంది. సీరత్ అద్భుతం హోటల్ సుబ్రహ్మణ్యం, స్నేహితులు, కుటుంబ సభ్యులతో వీణమైన క్షణాలను ఆవిష్కరించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. అయన సమకాలీన సంగీత, హృదయాలను తాకే జీవితంలోని చిన్న చిన్న సంఘటనలకు ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చాయి. ప్రతి సన్నివేశం నిజ జీవితానికి దగ్గరగా, మనసును హత్తుకునేలా ఉంది. ఆకట్టుకునే సంగీతం, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలతో 'భజ గోవిందం' 'రియాలిటీ' సినిమాకు తగిన ఆరంభంగా నిలుస్తోంది.

జడి సినిమా గ్లింప్స్ విడుదల..

ఓడియాలో ఘన విజయం సాధించిన 'జడి చిత్రాన్ని మగా ప్రొడక్షన్స్ అధినేత ఓదుగుల అశ్విని కుమార్ గౌడ్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీయాన్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాజల్ ర్ నిర్మించిన ఈ చిత్రానికి దిబ్య జ్యోతి ఓదయ సింగ్ రచన, దర్శకత్వం వహించారు. సైలేంద్ర సముంతరాయ్, ప్రియుబద స్వైని, అకాశి పోరా ప్రధాన పాత్రల్లో నటించగా.. సుశాంత్ దాస్ మహాపాత్ర, రవి మిత్రా, బాలకృష్ణ నాయక్, కృష్ణ రౌత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం కామెడీ థ్రిల్ డ్రామాగా తెరకెక్కింది. తాజాగా తెలుగు ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రత్యేక గ్లింప్సును విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. ఈ కథ గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. కాలేజీ యువతల మధ్య స్నేహం, అనుబంధాలతో ప్రారంభమై.. ప్రేమకథగా మారుతూ, స్నేహితుల మధ్య తలెత్తే విభేదాలు, సంఘర్షణలను ఆసక్తికరంగా మలిచయం చేస్తుంది. ప్రేమకథను మించి జీవితంలోని విభిన్న భావోద్వేగాలు, బంధాలను ఈ చిత్రం ఆవిష్కరించనుంది.





'జో జో' కాషన్ 2 సినిమా ఇంట్రెస్టింగ్ వీడియో రిలీజ్

హీరో, హీరోయిన్‌ని ప్రేమిస్తానంటాడు.. దానికి బదులుగా'వడుచు పిల్ల కావాస్తే... ఓ నాలుగు దినాలు వెనక పడి... పని కానిచ్చుదాని... పారిపోయే బ్రైపా? ఇష్టపడిన పిల్లని దాని బాధ్యతలతో సహా పెళ్ళి చేసుకొని దాన్ని జీవితాంతం మోసెంత గుండెబాయ ఉన్న మొగోడి బ్రైపా అని" ఆ పిల్ల ప్రశ్నిస్తాది .. దానికి హీరో బదులిస్తా.. "నువ్వ ప్రమాణికంగా చెబుతావన్నా ఒకసారి మాట ఇచ్చినానంటే మరణము తిప్పని పులసల మాది... బాలయ్య బాబు బ్రైవ" అని హీరో గదుసుగా సమాధానం ఇస్తాడు. హీరోయిన్ పని హీరోని ప్రేమిస్తాబా అని తెలియాలంటే మాత్రం 'జో జో' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. కృష్ణ కుమార్ , పమీ హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న రూరల్ రొమాంటిక్ డ్రామా 'జో జో'. లాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రముఖ దర్శకుడు దేవకట్టా సమర్పణలో కిరణ్ జయ్ కుమార్ దర్శకుడిగా రూపొందుతోంది. విజయం బ్యానర్‌పై విజయ్ కృష్ణ లింగమనేని ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

M/S ACHUKATLA PUBLICATIONS D.NO. 9/1542, M.R. ROAD, GOOTY RS, ANANTHAPUR, ANDHRA PRADESH - 515402.